LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

Visit Internet Edition @ www.zaminryot.com "e-mail : editor@zaminryot.com"

జమీన్‌రైతు

D.R. UTTHAMA ★★★ HOTEL

డి.ఆర్. ఉత్తమలో వింటర్ ఆఫర్

- వెజిటేరియన్ మీల్స్ (మధ్యాహ్నం మాత్రమే) Rs. 45/-
- అందరికీ అందుబాటులో ఎన్నో రకాల నాన్‌వెజ్ ఐటమ్స్ కలవు.
- ప్రతి ఆదివారం నెల్లూరు స్పెషాలిటీస్‌తో బఫే లంచ్ రూ. 160/- లకే.

Phones : 2317777 -10 Lines

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు సంపుటి : 73 సంచిక : 48 6.12.2002 శుక్రవారం 12 పేజీలు వెలిప్రతి : రూ.3.00లు జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

నీతికి మంగళం - అవినీతికి అందలం

జిల్లాను కుదిపేసిన మూడు కుంభకోణాలను గంప కింద కప్పేశారు

గత నెల రోజులుగా జిల్లాను సంచలనంతో ముంచెత్తిన మూడు అవినీతి కుంభకోణాలకు నిశబ్దంగా మంగళం పాడేస్తున్నది అధికార యంత్రాంగం. మంత్రి మహిమో, లేక తమకు తామే ఈ తలనొప్పి తలకెందుకు చుట్టుకోవాలనుకున్నారో తెలియదుకాని, అత్యంత తీవ్రంగా పరిగణించవలసిన మూడు కేసులను అతి తేలికగా నీరుగార్చి పారేస్తున్నారు.

అందులో మొదటిది - నకిలీ ఎరువుల తయారీ. మంత్రి స్వగ్రామం అల్లీపురంలో నాలుగు నెలలపాటు నిరంతరాయంగా నడిచిన ఈ ఉత్పత్తి కేంద్రాన్ని అధికారులు తమంత తాముగా పట్టించుకోలేదు; దినపత్రికలు గగ్గోలు చేయడంతో విధిలేక దానిపై దృష్టి సారించారు. అయితే సాక్షాత్తు కలెక్టర్ రంగంలోకి దిగి, స్వయంగా అల్లీపురం వరకువెళ్లి, దాడి జరపడంతో దీనిపై చర్య తీవ్రంగా వుంటుందనే భ్రమ కల్గింది. కాని బలవంతపు బ్రాహ్మణార్థంగా దాడి జరపడం తప్ప, ఆ తర్వాత చిత్తశుద్ధితో నిజా నిజాలు వెలికితీసి; నేరస్తులను చట్టానికి పట్టించే ప్రయత్నమంటూ జరగనేలేదు. పోలీసు చాలా ఉదాసీనంగా వ్యవహరించింది ఈ కేసు విషయంలో. నకిలీ ఎరువుల తయారీ సంస్థకు అసలైన యజమాని రంగారావు ఈనాటి వరకూ పట్టుబడనేలేదు. అతడు నెల్లూరులోనే ఒక టౌన్ తెలుగుదేశం నేత సంరక్షణలో వున్నాడని క్రింది స్థాయి పోలీసులు చెప్తున్నారు. కాని ఆ తెలుగునేత ఇంటికి వెళ్లి, సోదా చేసేందుకు ఉన్నతాధికారులు అనుమతి ఇవ్వడం లేదట.

అది పోనివ్వండి; దొరికిన దొంగలు కూడా తేలికగా బయటపడి పోయేందుకు తమ వంతు సహకారం అందచేస్తున్నారు పోలీసులు. ఈ కేసులో అరెస్ట్ అయిన అల్లీపురం గ్రామ ఉప సర్పంచ్ సుబ్బయ్య - వారం రోజుల లోపే కోర్టు నుంచి బెయిల్ పొంది ఇంటికి చేరుకున్నాడు. తతిమా వారు కూడా రేపో మాపో వెలికి రావచ్చునుకొంటున్నారు.

నకిలీ ఎరువుల వ్యవహారం ఎంత దుర్మార్గమైన నేరమో పోలీసుకు వివరించి చెప్పనవసరంలేదు. దాదాపు వెయ్యి మంది రైతులు ఈ ఎరువులను వాడి వుంటారని అంచనా. దాని ఫలితంగా ఎన్ని వందల కోట్ల రూపాయల పంట నష్టం జరిగి వుంటుందో ఊహించలేము. అసలే చేతికి నోటికి అందక బక్కచిక్కిపోయిన రైతాంగం ఈ నష్టం వల్ల మరెంతగా చితికి పోతుందో అర్థం చేసుకోగల్గితే ఈ కేసు తీవ్రత పోలీసుకు బోధపడుతుంది. దురదృష్ట వశాత్తు వారు దీన్ని నీరుగార్చి పారేయడానికి తమ చాతుర్యమంతా ప్రదర్శిస్తున్నారు. మోసం, దగా వంటి సాధారణ నేరస్తులపై ప్రయోగించే 420 సెక్షన్ క్రింద ఈ నకిలీ ఎరువుల ఉత్పత్తిదారుల మీద కేసు పెట్టారువారు. నిజానికి ఎరువుల నియంత్రణ చట్టం, నిత్యావసర వస్తువుల చట్టం, కల్తీ పదార్థాల చట్టం వంటి వాటన్నింటిని అన్వయింప చేయవలసిన కేసు ఇది. తమకు తెలియకుంటే న్యాయ నిపుణులను అడిగి వుండాలి. ఏ సెక్షన్ క్రింద కేసు పెట్టాలో తెలియని అమాయకులేమీ కాదు పోలీసులు. వారికి ఖచ్చితంగా అన్నీ తెలుసు. కాని ఈ కేసు వెనుక వుండే రాజకీయ వత్తిడులకు నిస్సిగ్గుగా తలవంచి, నీరు కార్చడానికి తప్పుడు దారి అనుసరించి వుండాలి.

ఎస్‌పి గారు ఈ ఆరోపణను అంగీకరించక పోవచ్చు. ఏ నేరానికి ఏ చట్టం ప్రయోగించాలో మాకు పాఠాలు నేర్పవలసిన అవసరం లేదని విసుక్కోనూవచ్చు. కాని, ఈ ఆరోపణ నిజం కాదని ప్రజలను మాత్రం నమ్మించలేరు. ఒక్క సెక్షన్ల విషయంలోనే కాదు - పోలీసులు తల దించుకోవలసిన తప్పులు చాలానే వున్నాయి ఇక్కడ. అందులో మొదటిది - సీల్ చేసిన గోడౌన్‌నుంచి నకిలీ ఎరువులు తరలించడానికి వారెందుకు అనుమతిచ్చారు అన్నది. ఆ ఎరువులను రాత్రికి రాత్రి అక్కడ నుంచి తరలించి, నకిలీ ఎరువుల ఆనవాళ్లు లేకుండా చేయడంలో పోలీసు ఎందుకంత ఆతృత చూపింది? రాజకీయ వాదుల బెదిరింపులకు భయపడ్డారా? లేక నకిలీ ఎరువుల యజమానుల నుంచి లంచాలు తిన్నారా? ఈ ప్రశ్నలు మేము వేస్తున్నవి కావు; జనంలో వినవస్తున్నవి.

ఇందులో ఏది నిజమైనా నకిలీ ఎరువులు తయారుచేసిన వారికంటే వారిని తప్పించ చూస్తున్న పోలీసులే పెద్ద నేరస్తులుగా ముద్రపడి పోతారు ప్రజల దృష్టిలో. ఎస్‌పి గారు ఎందువల్లనో మొదటి నుంచి ఈ కేసు పట్ల అంటీ ముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మొత్తం దర్యాప్తు క్రింది స్థాయి వారికి వదిలేశారు. ఆయన నేరుగా పర్యవేక్షణ జరిపి వుంటే - నేరస్తుడిని తమ ఇంట్లో దాచుకునే ధైర్యం తెలుగునేతలకు వస్తుందా? ఇప్పటికైనా మించిపోయింది ఏదీ లేదు. పోలీసు తల్చుకుంటే పరారీలో వున్న నిందితుడిని ఒక్కరోజులో పట్టుక రాగలడు; బెయిల్‌పై విడుదల అయిన వారిని కూడా మళ్లీ జైలులోకి నెట్టగలడు. ఈ కేసులో రాజకీయవాదుల పాత్ర మీద కూపీ లాగే గుండె ధైర్యం మీకు లేవంటే అర్థం చేసుకోగలం: కాని రాజకీయ వాదుల ఒత్తిడి వస్తుందన్న భయంతో అసలు దోషులను కూడా నిర్దోషులుగా వదలి పారేస్తే- ఇక మీకు ఖాకీ దుస్తులెందుకు? చేతిలో లాఠీలెందుకు?

రెండవకేసు - పనికి ఆహార పథకానికి సంబంధించినది. కాకుటూరు ఎఫ్‌సిఐ గోడౌన్లలో దాదాపు 420 టన్నుల బియ్యం పట్టుబడ్డాయి; అవి సర్వేపల్లి నియోజక వర్గానికి చెందిన పనికి ఆహారపథకం బియ్యం అని గగ్గోలెత్తింది; పైగా అవి నెల్లూరు జిల్లాలో పండని టి-47 రకం ఒరిస్సా బియ్యం అని కూడా తేలింది; పత్రికా విలేఖరులు, ప్రతిపక్షనేతలు గోడౌన్‌కు వెళ్లి చూశారు; అయినా - ఆ బియ్యాన్ని ఏమీ జరగనట్లు అదే మిల్లర్లకు ఇచ్చిపారేశారు - జాయింట్ కలెక్టర్‌గారు.

తరువ 7వ పేజీలో

లోక్‌సభలో నెల్లూరు కల్తీ ఎరువులు

నేదురుమల్లి ప్రస్తావన

నెల్లూరులో జరిగిన నకిలీ ఎరువుల దగాపై పార్లమెంట్‌లో ప్రస్తావన వచ్చింది. రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు, నరసరావుపేట లోక్‌సభ సభ్యుడు వేదురుమల్లి జనార్దనరెడ్డి ఈ ప్రస్తావన తెచ్చాడు. రైతాంగ సమస్యలపై కాంగ్రెస్ పార్టీ తరపున ప్రసంగిస్తూ దీన్నొక ఉదాహరణగా వాడారాయన. 'మా స్వంత జిల్లాలో ఇటీవల పెద్ద ఎత్తున నకిలీ ఎరువులు బయటపడ్డాయి; యూరియా, సల్ఫేట్ వంటి ఎరువులలో 50శాతం ఇసుక, సున్నం, ఉప్పు కలిపి రైతులకు అమ్మేశారు. వాటిని రాష్ట్ర ప్రభుత్వం పట్టుకున్నది; కాని ఎటువంటి చర్యా తీసుకోలేదు; వారుతీసుకునే చర్య కూడా ఏమీ వుండదు; ఎందుకంటే వారు ఆ ఎరువుల శ్యాంపిల్ తీసి లాబొరేటరీకి పంపారు; అక్కడ అవి మంచి ఎరువులని సర్టిఫికేట్ తీసుకుని వస్తారు; దానితో ఆ వీరం మాయమౌతుంది'.

"ఎరువులు, విత్తనాలు, తెగుళ్ల మందుల విషయంలో కల్తీ, నకిలీ సరకులు మార్కెట్లో దర్శన మివ్వడం ఇటీవల మామూలై పోయింది; ఈ మధ్య హోంమంత్రి అద్వానీ గారు మహిళలపై అత్యాచారాలు చేసే వారిని ఉరి తీయాలని చెప్పారు; ఈ నకిలీ ఎరువుల నేరం అంతకంటే హేయమైనది; మానభంగాలు చేసే వారితో పాటుగా వీరిని కూడా ఉరి తీయడం సమంజసం; దురదృష్టవశాత్తు ఈ దుర్మార్గ నేరాలకు పాల్పడే వారి మీద కఠిన చర్య తీసుకోవడానికి మన చట్టాలు కఠినంగా లేవు".

జనార్దనరెడ్డి గారు పార్లమెంట్‌లో చెప్పిన మాటలివి. రైతాంగానికి చెందిన ఇతర సమస్యలను కూడా ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు. ఆ ప్రసంగ పఠకం అంటూ ఒక్కటి వుందని చెప్పగలరా ఎవరైనా? ఏటికేడాది బడ్జెట్‌లో వ్యవసాయ పెట్టుబడులను తగ్గించి వేస్తున్నారు; కేంద్ర బడ్జెట్‌లో 54శాతం వ్యవసాయానికి ఇస్తున్నామని ఆర్థిక మంత్రి గొప్పగా ప్రకటిస్తున్నారు; కాని నిజానికి అందులో 60శాతం వరకు గ్రామీణాభివృద్ధికి వెళ్లిపోతున్నది. గ్రామీణాభివృద్ధి వ్యవసాయం ఎట్లా అవుతుంది? రైతులకేమి ఉపయోగం వుంటుంది?

పాఠం క్లుప్తంగా దిగువ ఇస్తున్నాం.

ఈ రైతు అన్నవాడికి ఏదైనా మిగిలి వుందా అంటే - అది సమస్యల పలయం తప్ప మరేమీ కాదు; అదిక్కూటే ఈ రోజు రైతులకు తోడుగా వున్నది; దేశంలో ఆహార కొరత ఏర్పడినప్పుడు రైతాంగం ముందుకు వచ్చి, రాత్రి పగలు కష్టపడి, స్వయం సమృద్ధి సాధింపచేశారు; దేశానికి అంత గొప్ప సేవ చేసినందుకు వారికి తిరిగి దేశం తరపున మనం ఇచ్చింది - జై జవాన్ జై కిసాన్ అన్న నినాదం మాత్రమే. రైతుల కోసం తయారు చేసిన సంక్షేమ ఒక్క లీటర్ మంచి నీళ్లు 16 రూపాయలకు అమ్ముకుంటున్నారు; కాని లీటర్ పాలకు 10 రూపాయల ధర చెల్లించలేక పోతున్నారు. బ్యాంకుల డిపాజిట్లలో 78శాతం గ్రామీణ ప్రాంతాల నుంచే వస్తున్నాయి; కాని గ్రామాలకు చెందిన అవసరాలకు, రైతులకు కలిపి బ్యాంకులు ఇస్తున్న అప్పులు శాతం కేవలం 11 మాత్రమే. అంటే రైతులు ఇచ్చే డిపాజిట్లతో నడిచే బ్యాంకులు అదే రైతుల నోరు కొట్టి, వారి డబ్బుతో పరిశ్రమలను, వ్యాపారాలను పోషిస్తున్నదన్నమాట. గ్రామీణ అప్పుల శాతాన్ని కనీసం 18శాతానికి పెంచాలని రిజర్వ్ బ్యాంక్ అన్ని బ్యాంకులకు ఆదేశం ఇచ్చింది; కాని దాన్ని పాటించిన

తరువ 7వ పేజీలో

ద్వితీయ వార్షికోత్సవ శుభాకాంక్షలు



డా. సుధాకర్ గారితో
పాతపాటి కృష్ణం వాయుడు - భారతి
లక్ష్మీఫోటో స్టూడియో, బజారుపేట,
అత్తిమాంజేలపేట, తిరుపతూరుజిల్లా,
తమిళనాడు

మాకు వివాహమైన 18 సం.ల తరువాత సంతానప్రాప్తి కల్గించిన
డాక్టర్ సుధాకర్, M.S.,
డాక్టర్ విజయలక్ష్మి, M.D., గార్లకు
వారు స్థాపించిన
సాయ్రూట్ క్లినిక్ &
టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్‌కు
ద్వితీయ వార్షికోత్సవం సందర్భముగా
వారికి మా హృదయపూర్వక
శుభాకాంక్షలు
తెలియజేసుకుంటున్నాము.



సాయ్రూట్ క్లినిక్
& టెస్ట్‌ట్యూబ్ బేబీసెంటర్
ఆర్.టి.సి. బస్టాండు ప్రక్కన, శోధనీనగర్,
నెల్లూరు. ఫోన్: 0861 - 2332137

సాగునీటి లెక్కల్లో అధికారుల మతలబు

సోమశిల నీటి విడుదలకు సంబంధించి పితమ్యుతి సూపరింటెండింగ్ ఇంజనీర్ రఘుపతి ఇచ్చిన ఒక పత్రికా ప్రకటన రైతాంగాన్ని గందరగోళంలో ముంచెత్తున్నది. సోమశిల రిజర్వాయర్‌లో ఈ ఏడాది నీటి నిల్వ తక్కువగా వుంది కాబట్టి ఖరీఫ్ పైరుకు నీరు ఇవ్వలేమని నెల క్రితం అధికారులు స్పష్టం చేశారు. అయితే జిల్లా నీటి పారుదల సలహా సంఘం సమావేశంలో మాజీ మంత్రి ఆదాల ప్రభాకరరెడ్డి అధికారులతో వాగ్యుద్ధానికి దిగి, నీటి లెక్కల ప్రకారం దాదాపు ఒక లక్ష 40వేల ఎకరాలకు నీరు ఇవ్వవచ్చునని తేల్చి, ఆ ప్రకారం వారిని ఒప్పించాడు. ఈ విస్తీర్ణానికి జిల్లా మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మొదట కొంత సందేహం చూపినా, ఆ తర్వాత ప్రభాకరరెడ్డి మాటకు తల వూపాడు. దీనితో నెల్లూరు, కోవూరు డెల్టా రైతులు; కనుపూరు కాలువ రైతులు నింపాదిగా వ్యవసాయ పనులు మొదలు పెట్టారు.

ఈ దశలో రఘుపతి గారి పత్రికా ప్రకటన వారిని గందరగోళానికి గురి చేస్తున్నది. సుదీర్ఘమైన ఈ ప్రకటనలో ఆయన సోమశిల నీటి పరిస్థితిని విపులంగా వివరించారు. రిజర్వాయర్‌లో ఇప్పుడు కేవలం 13.81టిఎంసిల నీళ్లు మాత్రమే వున్నాయని; అందులో 2టిఎంసిలు డెడ్ స్టోరేజి అని; మరొక రెండు టిఎంసిలు ఆవిరి రూపంలో గాలిలో కల్సి పోతాయని; రిజర్వాయర్ నుంచి సంగం ఆనకట్ట వరకు పారుదల వల్ల మరికొంత నష్టం తప్పదు కాబట్టి - కాలువలకు విడుదల చేసే దశకు కేవలం 7.81టిఎంసిల నీరు లభ్యమౌతుందని; కనిగిరి, నెల్లూరు తదితర చెరువులలో నిల్వ వున్న దాదాపు 3.9టిఎంసిల నీరు కూడా కాలువలకు వెళ్తుంది కాబట్టి - మొత్తం మీద 9.36 టిఎంసిల నీరు మాత్రమే ఖరీఫ్ పంటకు ఇవ్వగలమని; ఈ నీటితో ఇరిగేషన్ బోర్డు సమావేశం ప్రకటించిన లక్ష 40వేల ఎకరాలకు కనాకష్టంగా మాత్రమే పంటలు పండించవచ్చునని ఎస్‌ఇ గారు

మద్రాసు కోసం నీటిని దాచి పెట్టారా?

వివరించారు. సోమశిలలో, ఇతరత్రా చాలా నీటి నిలువలున్నాయన్న వదంతులు నమ్మవద్దని; ఇంతకు మించి ఈ ఏడాది నీరు లభించే పరిస్థితి లేదని; అందువల్ల నాన్‌డెల్టా రైతులు తమకు నీరు కావాలన్న కోరికను విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా రైతులు డెల్టా కాలువలలో నుంచి అదనంగా నీటిని తోడుకున్నా; వున్న నీటిని నాన్ డెల్టా చెరువులకు మళ్లించినా మొదట ప్రకటించిన 1,40,000 ఎకరాల పైరు ప్రమాదంలో పడి పోతుందని ఆయన హెచ్చరిక చేశారు.

అయితే ఈ ప్రకటనను సరిగా అర్థం చేసుకోలేక పోయినందువల్ల కాబోలు దినపత్రికలు 1,40,000 ఎకరాలకు నీరు లేదని ఎస్‌ఇ గారు ప్రకటించినట్లు వార్తలు వ్రాశాయి. దానితో రైతాంగంలో గగ్గోలు చెలరేగుతున్నది. కనుపూరు కాలువకు నీరు ఇవ్వకుంటే అందోళన తప్పదని రాపూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి; ఉత్తర కాలువకు నీరు లేవు అంటే సోమశిల నుంచి నీటిబొట్టు బయటకు పోనివ్వనని ఆత్మకూరు ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్య ప్రకటించారు. వార్లు పోసుకున్న తర్వాత నీరు లేదంటే ఎట్లా అని రైతాంగం ఆందోళన చెందుతున్నది.

ఎస్‌ఇ గారు తన ప్రకటనకు మరొక వివరణ ఇస్తే తప్ప ఈ అపోహలు తొలగేటట్లు లేవు. ఈ కాలువల క్రింద ఏ ఏ గ్రామాలలో ఎంతెంత విస్తీర్ణం మేర నీటిని విడుదల చేయబోతున్నారో విపులంగా ప్రకటించవల్సిన అవసరం వుంది. సోమశిల నుంచి నీటి విడుదల పెడ్యూలు - తేదీలు, నీటి పరిమాణం వారీగా ఇచ్చారాయన. అయితే దాన్ని ఏ పత్రికా ప్రకటించలేదు. కరపత్రాల రూపంలో కాని, మరొక మార్గంలో కాని ఆ వివరణను రైతులకు చేర్చగల్గితే ఉపయోగంగా వుంటుంది.

అయితే ఇక్కడ ఒక్క సందేహం మాత్రం వుంది. సోమశిల నీటి నిల్వ విషయంలో ఆయన చెప్తున్న లెక్క సక్రమమా లేక మద్రాసుకు నీరు ఇవ్వడం కోసం ఏదైనా దాచి పెడుతున్నాడా అన్నది ఆ అనుమానం. జిల్లా ఎమ్మెల్యేలు సోమశిలకు వెళ్లి, స్వయంగా నీటి లెవల్ చూసి, లెక్క వేసి, రైతులకు వాస్తవం వివరిస్తే ఈ సందేహం కూడా తొలగిపోతుంది.

సునిగుడు

* శేషారెడ్డి గారికి కోపం వచ్చింది

* కోచింగ్ సెంటర్లు నియమం తప్పుతున్నాయి

దిసిసి అధ్యక్షుడు పి.వి.శేషారెడ్డి గారికి కోపం వచ్చింది; గతవారం ఐది శీర్షికలో ఆయనపై చేసిన చిరు వ్యాఖ్యలు అందుకు కారణం. ఎప్పుడూలేనిది స్వేచ్ఛగా నోరు విప్పుతున్నారాయన. ఆ వ్యాఖ్యలు చేసిన ఈ విమర్శకుడ్ని, జమీన్‌రైతు పత్రికను కూడా శపనార్థాలు పెడుతున్నారు. కనపడిన వారి దగ్గరల్లా నోటి దుల తీర్చుకుంటున్నారు.

ఆ వ్యాఖ్యలకు ఆయన అంతగా ఆవేదన చెందవల్సిన అవసరం ఏమిటో నాకైతే అర్థం కావడం లేదు. అల్లీపురంలో బయటపడిన నకిలీ ఎరువుల కీలక పాత్రధారులలో ఒకరు ఆయన అనుచరుడని; ఎఫ్‌సిఐ గోడౌన్లలో బయటపడిన దొంగ బియ్యం సరఫరాదారులలో కొందరు ఆయన మనుషులని కాంగ్రెస్‌వాదులు చెవులు కొరుక్కోవడం; ఆరోగ్య కారణాల వల్ల ఆ సమయంలో హైదరాబాద్‌లో వుండిన ఆయన వాటికి సరైన వివరణ ఇచ్చుకోలేక పోవడం అపార్థాలకు దారి తీసిందని మాత్రమే వ్రాశాము అందులో. ఇవి నిందలే తప్ప నిజాలు కావని కూడా స్పష్టంగా పేర్కొన్నాము. అనవసరంగా నిందలు పడవల్సి వచ్చినందుకు సానుభూతి చూపాము. ఆ నిందలు నిజాలని మేమేమీ నిర్ధారించ లేదు. పైగా సామాన్య జీవితం గడిపే శేషారెడ్డి అటుపంటి పనులకు పాల్పడరని కూడా పేర్కొన్నాము. అది కూడా తప్పు అయితే ఎట్లా?

పత్రికా విమర్శలు, వ్యాఖ్యలను సహృదయంతో స్వీకరించడం రాజకీయ వాదులకు మొదటగా వుండవల్సిన లక్ష్యం. పత్రికలు వుండేది తమను బాగుడానికి తప్ప తమ తప్పులు ఎత్తి చూపడానికి కాదన్న దురభిప్రాయం వారిలో కల్గితే ఎవరు చేయగల్గింది ఏదీ లేదు. పైగా జమీన్‌రైతులో కాంగ్రెస్‌వాదుల

దోలేంద్ర

మీద వ్యాఖ్యలేమిటి అని ప్రశ్నిస్తున్నారాయన. అక్కడికి జమీన్‌రైతు కాంగ్రెస్ గుత్తపొత్తు అయినట్లు? గతంలో పలుమార్లు చెప్పాము - జమీన్‌రైతుకు కాంగ్రెస్ పట్ల అభిమానం వున్న మాట నిజమే కాని, కాంగ్రెస్ బానిస మాత్రం కాదు, కాబోదు అని. పత్రికకు పాఠకులు ముఖ్యం; పత్రికకు కావల్సింది పాఠకుల మెప్పే తప్ప రాజకీయవాదుల భుజకీర్తులు కాదు. శేషారెడ్డి గారూ, అపలే కొత్తగా బిపి సమస్య వచ్చి వున్నది మీకు; అనవసరంగా ఆయాసపడితే అది మరింత పెరగడం తప్ప ప్రయోజనం ఏదీ వుండదు.

***

కొరవ 7వ పేజీలో

ప్రథమ వర్ధంతి



జననం: 02.12.1944 మరణం: 05.12.2001

మా ఇంటి దైవం, మాకు తెలుగు చూపిన దీపం, మా హృదయాలలో నిండిన రూపం, మాకు మార్గదర్శకులు

శ్రీ వేనాటి మునిరెడ్డి గారి

ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి పవిత్ర ఆత్మకు శాంతిని చేకూర్చాలని శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరిని ప్రార్థిస్తున్నాము.

ఇల్లు: తల్లి: **వనమ్మ** - భార్య **వసంతమ్మ**

తమ్ముడు: **వేనాటి రామచంద్రారెడ్డి - విజయలక్ష్మి**

కుమారులు: **వేనాటి సురేష్‌రెడ్డి - నిషిత**

వేనాటి సతీష్‌రెడ్డి - సుమంత్‌రెడ్డి

కుమార్తె: **వేనాటి శ్వేత**, మనుమరాలు: **నవ్య**

ఆత్మీయుడు: **డా॥ వరసా రత్నం**, ఎమ్మెల్యే, సూళ్లూరుపేట

ఇరాక్‌కు ఎందుకీ శిక్ష?

ఇరాక్‌పై అమెరికన్ల దాష్టీకాన్ని ప్రపంచ దేశాలివీ నిలువరించలేక పోవటం నిజంగా దురదృష్టకరం. సద్దాం హుస్సేన్‌ను హతం చేయాలన్నది ఎన్నికయ్యే ప్రతి అమెరికన్ అధ్యక్షుడికి ఒక తీరని కోరిక. అందుకు వారు చేయని ప్రయత్నం లేదు. కొన్ని వందలసార్లు ఇరాక్‌పై బాంబుల వర్షం కురిపించారు. మొత్తం ప్రపంచ దేశాలన్నింటి చేత సంఘ బహిష్కారం పాటింప చేస్తున్నారు. వారి ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారు. వారి దేశంలో దొరికే పెట్రోలును ఏ ఇతర దేశం కొనుగోలు చేయకుండా ఆంక్ష విధించారు. సద్దాం హుస్సేన్‌ను చంపడానికి పలుమార్లు కిరాయి హంతకులను ప్రయోగించారు; అతడు నివాసం వుండే భవంతులపై మిస్సైల్స్ వేశారు.

ఈ దుర్మార్గ ప్రయత్నాలలో ఎన్ని లక్షల మంది అమాయక ఇరాక్ పౌరులు హతమైపోయారో లెక్కలేదు. దాదాపు ఇరవై లక్షల మంది ప్రాణావసర మందులు దొరకక నిస్సహాయంగా చనిపోయారని అంచనా; మరొక ఐదు లక్షల మంది పసికందులు పౌష్టికాహార లోపంతో మరణించి వుంటారని ఐక్యరాజ్య సమితి లెక్కతేల్చింది. గత పన్నెండేళ్ల నుంచి ఇరాక్‌పౌరులు దినదిన గండం నూరేళ్లాయుష్షుగా బ్రతుకులీడుస్తున్నారు. అర్ధాకలితో అలమటిస్తున్నారు.

ప్రపంచ రాజకీయాలలో లుప్తమై పోతున్న మానవీయ విలువలకు ప్రత్యక్ష తార్కాణం ఇది. ఇంతటి ఘోరాలకు అమెరికా పైకి చెప్పే కారణం - సద్దాం హుస్సేన్ బుద్ధి మంచిది కాదు అని; అతడి వద్ద వినాశకర మారణాయుధాలున్నాయని, వాటిని ఉపయోగించి ప్రపంచశాంతికి భంగం కల్గిస్తాడని. అయితే అమెరికా చిత్రించేటంతటి క్రూరాత్ముడేమీ కాదు సద్దాంహుస్సేన్. నిజానికతడు అత్యంత అభ్యుదయ భావాలు కల్గిన అరబ్‌నేత. తతిమా అరబ్ దేశాధిపతుల వలే అతడికి ముస్లిం మత ఛాందస వాదం లేదు; అతడి పాలనలో మహిళలు పూర్తి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు అనుభవిస్తున్నారు; మతం పేరుతో తతిమా అరబ్ దేశాలు మధ్యయుగాల నాటి అటవిక పాలన సాగిస్తుంటే సద్దాం మాత్రం తన దేశంలో పౌరులకు ఆధునిక వసతులన్నీ సమకూర్చాడు. యుద్ధానికి ముందు రోజులలో బాగ్దాద్ నగరం ఐరోపా నగరాలను తలపింప చేసింది. ముస్లిం తీవ్రవాదులకు సద్దాం ఏనాడు అండ, ఆశ్రయం కల్పించలేదు. నిజానికి మత ఛాందసభావాలకు వ్యతిరేకంగా తనపౌరుగున వున్న ఇరాన్ దేశంతో పదేళ్లపాటు సమరం చేశాడు. బిన్‌లాడెన్ వంటి ముస్లిం తీవ్రవాదులు సద్దాంహుస్సేన్‌ను తమ శత్రువుగా భావిస్తారు.

ఒక మహమ్మదీయ, అరబ్ దేశం ఇంత ఆధునిక భావాలతో విలసిల్లడం చూసి అమెరికాతోపాటు యావత్ అంతర్జాతీయ సమాజం సంతోషపడాలి; కాని అందుకు విరుద్ధంగా జరుగుతున్నది ఇప్పుడు. ఇరాక్‌లో అపారంగా లభించే పెట్రోల్ సంపదను తమ ప్రయోజనాలకు అనుగుణంగా మల్చుకోవాలనే అమెరికన్ వ్యాపార సంస్థల దుర్బుద్ధే ఇందుకు కారణం. ఇరాక్‌లో దాదాపు 112బిలియన్ బారెళ్ల ఆయిల్ నిల్వలున్నాయని అంచనా; సౌది అరేబియా తర్వాత ఇంత విస్తృత ఆయిల్ సంపద కల్గిన దేశం ఇదొక్కటే. సద్దాంహుస్సేన్ అధికారంలోకి వచ్చే వరకు అమెరికన్, బ్రిటిష్ పెట్రోల్ కంపెనీలు ఇక్కడ పెట్రోల్ బావులన్నింటిని తమ చేతిలో పెట్టుకొని వుండినాయి. కాని హుస్సేన్ వాటిని జాతీయం చేశాడు. అప్పటి నుంచి అతడంటే వారికి కడుపుమంట. ఆ కక్షతోనే ఇరాన్ నేతలను రెచ్చగొట్టి యుద్ధానికి ప్రేరేపించారు. అది ముగిసిన తర్వాత ఇరాక్ పెట్రోల్ సరఫరాకు సరైన ధర రాకుండా చేయడానికి సౌది అరేబియా, కువైట్ దేశాల రాజులను ప్రయోగించారు. ఇప్పుడు సంఘ బహిష్కార శిక్షతో నలిపి పారేస్తున్నారు. సద్దాంహుస్సేన్‌ను గద్దె దింపి, తమ కీలుబొమ్మగా వ్యవహరించే ప్రభుత్వాన్ని అక్కడ నెలకొల్పాలన్నది వారి కోరిక. అదే జరిగితే మరొకసారి ఇరాక్ పెట్రోల్ బావులన్నింటిపైన పెత్తనం వస్తుంది. అమెరికా ఉపాధ్యక్షుడు డిక్ చెనెయ్‌ఆయిల్ కంపెనీల ప్రతినిధి. అతడికి పలు పెట్రోల్ వ్యాపారాలతో సంబంధాలున్నాయి. అతడు ఆ పదవి స్వీకరించిన తర్వాత ఇరాక్‌పై పగ్గాడి పెరిగి పోయింది. ఐక్యరాజ్య సమితిని అడ్డం పెట్టుకొని వారు అత్యంత క్రూరమైన పద్ధతులలో ఇరాక్ ప్రజలను హింసిస్తున్నారు. సద్దాంహుస్సేన్ తయారు చేసిన మారణాయుధాలను వెతికి, కనిపెట్టి, నాశనం చేయడం కోసమనే వెపంతో ఒక బృందాన్ని అక్కడకు పంపించున్నారిప్పుడు. వారు సద్దాం విపసించే రాజప్రాసాదంతో సహా, దేశంలోని ఇల్లిల్లు గాలిస్తున్నారు.

జమీర్తైము

ఎంతవెతికినా తాము చేప్పే మారణాయుధాలు అక్కడ దొరకవని వారికి తెలుసు. అందుపల్లే తమ బృందానికి సద్దాం సహకారం అందజేయడం లేదని అగం సృష్టిస్తున్నారు. ఆయుధ అన్వేషణ వీలు కాలేదు కాబట్టి, ఇరాక్‌పై యుద్ధం తప్పదని వాదిస్తున్నారు.

ఇరాక్ గనుక స్వేచ్ఛగా తన పెట్రోల్ నిల్వలను ఎగుమతి చేసుకోగల్గితే, ప్రపంచ మార్కెట్‌లో పెట్రోల్ ధరలు పాతాళానికి పడిపోతాయన్నది అమెరికా భయం. అదే జరిగితే, ఇటీపలి కాలంలో సముద్ర జలాలలో అన్వేషణ జరిపి, బావులు త్రవ్వి, పెట్రోల్ ఉత్పత్తి చేస్తున్న కంపెనీలు దివాలా తీస్తాయి. భూమిపై పెట్రోల్ బావులతో పోలిస్తే సముద్ర లోతులలో నుంచి తీసే పెట్రోల్ ఉత్పత్తి ఖర్చు చాలా ఎక్కువ.

మరొక ప్రక్క పశ్చిమాసియాలో పెట్రోల్ నిల్వలు కల్గిన దేశాలను నియంత్రించకుంటే ప్రమాదమన్నది వారి భయం. అందువల్లనే ఉజ్బికిస్తాన్, తుర్కుమెనిస్తాన్, తజకిస్తాన్ తదితర దేశాలలో తమ సైనిక స్థావరాలు నెలకొల్పారు; ఇటీవలనే ఆఫ్ఘనిస్తాన్‌ను వశం చేసుకొన్నారు; ఇప్పుడు ఇరాక్‌పై పడ్డారు.

ఒక దేశం తన రాజకీయ, వ్యాపార ప్రయోజనాల కోసం మరొక దేశాన్ని ఇంత దారుణంగా చిత్రహింసల పాలు చేయడం; దానిని తతిమా ప్రపంచం మౌనంగా చూస్తూ వూరుకోవడం మహాపరాధం. రష్యా, భారత్ వంటి దేశాలు 'ఇది అన్యాయమని నిరసన తెల్పుతున్నప్పటికీ, ఆ ప్రతిఘటన అమెరికన్ల దాష్టీకాన్ని నిలువరించేంత తీవ్రత సంతరించుకోవడంలేదు. ఫ్రాన్స్, జర్మనీలు అభ్యంతరం చెప్పకపోయివుంటే ఈ పాటికి ఎప్పుడో అమెరికన్ సైన్యం ఇరాక్‌ను శ్మశానంగా మార్చి వుండేది.

అమెరికన్లు సాగిస్తున్న ఈ దారుణ దుర్మార్గాలను నిరోధించడంలో, ప్రతిఘటించడంలో అంతర్జాతీయ సమాజం ఎంతమాత్రం వుపేక్షించినా మొత్తం ప్రపంచదేశాల సార్వభౌమత్వానికే ప్రమాదం తప్పదు. ఈ అన్యాయ పోరాటానికి భారతదేశం నాయకత్వం వహించగలిగితే ఎంత బాగుంటుంది?

జమీర్తైము

5-12-1952

వెల:0-2-0 పేజీలు:12

నెల్లూరు పిల్లల మహాసభ

నెల్లూరు పిల్లల మహాసభ ఈనెల 31,జనవరి1 తేదులందు నెల్లూరులో జరుగును. మంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు ఈ సభలకధ్యక్షత వహింతురు. శ్రీ గోపాలరెడ్డిగారు సభలను ప్రారంభింతురు. ఈ సందర్భంలోనే నెల్లూరు ఆంధ్ర బాలానంద సంఘం స్థాపించబడును. సభ్యత్వ రుసుము ఒక రూపాయి, పిల్లలందరు పై సభలకు వేలకు వేలుగా విచ్చేసి జయప్రదము నొనరింపవలెను.

నెల్లూరు ముచ్చట్లు
ఏసి సన్మానం

ఈ పన్నాలింకా పెరుగుచున్నవి అంటే ప్రజాసేవ పట్ల అతని గురుతర బాధ్యతను పెచ్చిస్తున్నవన్నమాట జ్ఞప్తి పరుస్తున్నదని భావం.

ఆంధ్ర సారస్వతాభిమాని, తాలూకా బోర్డు మునిసిపాలిటీ రాజకీయాలలోనే వృద్ధత్వాన్ని పొందిన అన్నదేపుల గోవిందరెడ్డిగారు ఈ రెండవ తేదిన తన ఇంట్లో ఏసి. సుబ్బారెడ్డిగారికి తెనెటివిందు ఇవగిరి. ఆ విందుకు ముక్కవరపు రామిరెడ్డి, ఎం.ఎ. స్వామయ్య, పెద్దలరుదెంచిరి. రామస్వామయ్యగారు ఏసి. సుబ్బారెడ్డిగారిని అభినందిస్తూ యింగ్లీషు వాగ్ధారి పారించిరి. గోవిందరెడ్డిగారు సుబ్బారెడ్డిగారి సేవను ప్రశంసించి ఆశీర్వదించిరి.

ముఖ్యమైన మాటను మరిచాను: ఏసి. రెడ్డిగారు సమాధానమిస్తూ మంచినీటిని గూర్చి ఎక్కువ శ్రద్ధ వహిస్తానని చెప్పడం గమనించతగింది. 50 సంవత్సరముల నుండి నీటిపన్ను చెల్లిస్తూ కొలాయినీటికి వాచిపోతున్న పాగతోట మున్నగు పౌరులకు ఈ మాట బాదం క్షీర త్రాగినట్టుంది. తులసి మొక్క,

50 పల్లె క్రితం శీర్షం

గూడా మొలవని గాధక్షారోదక ప్రాంతీయులైన బృందావనం (బృందావనం అంటే ఆ పేర్లతో తులసి మొక్కగూడా మొలవదని అర్థం) యిత్యాదులవారికి అమృత జలవాసం చేసినట్లుంటుంది. అయితే ఏ.సి. రెడ్డిది కృషేగాని ఇక్కడ మునిసిపాలిటీ మొదలు శానిటరీ ఇంజనీరు వరకుగల అవరోధాలన్నీ గడచినపుడె ఆ కృషికి ఫలితం ఏర్పడగలదు. కావున భగవంతుని తోడ్పాటు గూడా అవసరమే.

రావు సాహెబుపైన కేసు

రెడ్‌క్రాస్ సొసైటి కార్యదర్శిస్థా

రావు 10వ పేజీలో

జనవాణి

చట్టుబండలైన చదువులు

జన్మభూమి మానవహారాలు, క్లీన్ అండ్ గ్రీన్, రాష్ట్ర అవతరణ దినోత్సవం, విదేశీప్రముఖులు, రాష్ట్రపతి, ప్రధాని రాష్ట్రానికి వచ్చిన సందర్భంలో స్వాగతానికి స్కూల్ పిల్లలను పిలుస్తున్నారు. ఈ వ్యవహారం వల్ల స్కూల్ పిల్లల చదువులు దెబ్బతింటున్నాయి. చదువు తోపాటు సామాజిక సేవ వుండాలేగాని, చదువును దెబ్బతీసే విధంగా విద్యార్థులను స్వాగత సేవా కార్యక్రమాలకు పిలిపించకూడదు. ప్రభుత్వం తలపెట్టే ఏ చిన్న కార్యక్రమానికైనా విద్యాశాఖ విద్యార్థులచేత వివిధ విన్యాసాల కోసం రోజులతరబడి రిహార్సల్స్ చేయిస్తూ విద్యకు దూరం చేస్తూంది. ఇప్పటికైనా అధికారులు తమ ధోరణి మార్చుకొని విద్యార్థులకు స్వేచ్ఛ నివ్వాలి.

కావలి ఎం.నిహారిక

రేపిస్టులను నపుంసకులను చేయాలి

మహిళలపై అత్యాచారం చేసే వ్యక్తులకు మరణ దండన విధించేలా కొత్తచట్టాన్ని తెచ్చే ప్రతిపాదనను పరిశీలిస్తామని ఉప ప్రధాని ఎల్‌కె. అద్వాని లోగుటలో స్పష్టం చేశారు. మనం చేసిన పటిష్టమైన చట్టాలు రూపొందించి వున్నారు. కాని వీటిలో సవాలక్ష లొసుగులు వుండడంవల్ల, అత్యాచారాలు,హత్యలు, కొట్లాటలు, మోసాలు, చీకటి ప్రపంచ నేరాలు జరిగిపోతూనే వున్నాయి. అహింసావాదాన్ని ప్రభోదించే మనదేశంలో రేపిస్టులకు మరణదండన నిజంగా విధించలేరు. కాబట్టి రేపిస్టులను నపుంసకులుగా చేస్తే జీవితాంతం చేసిన తప్పును తల్చుకొంటూ బాధపడతారు.

నెల్లూరు సోలా జానకిదేవి

సిఎం పేషిలో కూడా అవినీతా?

ప్రజలకు ఎక్కడన్నా అన్యాయం జరిగితే ఆ విషయాలను వినతిపత్రం రూపంలో ముఖ్యమంత్రికి పంపుతుంటారు. ముఖ్యమంత్రి పేషిలోని అధికారులు వీటిని పరిశీలించి అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం, ఆయాశాఖల ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుంది. అటువంటి సిఎం పేషీలోని ఉద్యోగులు ప్రాణాంతక వ్యాధులతో బాధపడేవారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరుచేసే మొత్తాలను స్వాహా చేశారన్న వార్త ఆశ్చర్యాన్ని కలుగజేస్తూంది. సిఎం పేషీలో నీతి, నిజాయితీ గలవారిని నియమించాలి. రాజకీయ ప్రలోభాలకు లొంగి అవినీతిపరులను నియమిస్తే ప్రజల బాధలను పట్టించుకొనేవారు లేకుండా పోతారు. అన్ని వ్యవస్థలకు అవినీతి పాకుతూపోతే ప్రజాస్వామ్య వ్యవస్థ కుప్పకూలడం ఖాయం. ఇప్పటికైనా సిఎం పేషీలో ప్రక్షాళన అవసరం.

నెల్లూరు ఎన్.నుప్రజ

ఈ నిర్ణయం సహేతుకమా?

కాశ్మీర్ శాంతి ప్రక్రియ పునరుద్ధ

కావ 10వ పేజీలో



నాన్ డెల్టా గోడుపట్టదా?

జిల్లాలో ప్రధాన నీటి వనరులైన సోమశిల, కనిగిరి, సర్వేపల్లి రిజర్వాయర్లు, నెల్లూరుచెరువుల్లో ప్రస్తుతం 18.68టిఎంసిల నీటిని పెట్టుకొని, నాన్ డెల్టా ప్రాంతాలను సాగునీరు ఇవ్వమంటే ఎలా అని రాపూరు, నెల్లూరు ఎమ్మెల్యేలు రామనారాయణరెడ్డి, వివేకానందరెడ్డి, డిసిసి అధ్యక్షుడు సివి శేషారెడ్డి ప్రశ్నించారు. 3 తేది ఇందిరాభవన్‌లో

రామనారాయణ ప్రశ్న

విలేఖరులతో మాట్లాడుతూ అక్టోబర్ 31తేది జరిగిన జిల్లా సాగునీటి సలహా సంఘం సమావేశంలో ఆనాడు రిజర్వాయర్లలో వున్న 16.527టిఎంసిల నీటి నిబట్టి లక్షా 40వేల ఎకరాలకు సాగు నీరివ్వాలని నిర్ణయించారు. నవంబరు నెలలో కురిసిన వర్షాలకు కనుపూరు, కావలి, సోమశిల ఉత్తర, దక్షిణ కాల్వల కింద చాలావరకు చెరువులు నిండడంతో ఈ ప్రాంత రైతులు వ్యవసాయపనులు మొదలెట్టుకొన్నారు. ఐతివి సమావేశంలో నిర్ణయం తీసుకొన్న లక్షా 40వేల ఎకరాలకు ఫిబ్రవరి నెలాఖరు వరకు 6.10టిఎంసిల నీళ్లు సరిపోతాయి. ఆవిరి, ఇంకుడైనా 7.50 టిఎంసిలు మాత్రమే ఖర్చవుతాయి. రిజర్వాయర్లలో మిగిలిన 11.18టిఎంసిల నీటిని ఏమి చేస్తారు. కనుపూరుకాల్వకు సంగం కాల్వ నుంచి రోజుకు 150 క్యూసెక్కుల చొప్పున మార్చి నెలాఖరు వరకు కేవలం 1.5 టిఎంసిల నీళ్లు విడుదల చేస్తే 40 వేల ఎకరాల్లో పంట పండుతుంది. ఇదే దామాషాలో కావలి, సోమశిల ఉత్తర, దక్షిణ కాల్వలకు నీళ్లు విడుదల చేస్తే 44వేల ఎకరాల్లో పంటలు పండుతుందన్నారు. గతంలో సోమశిలలో రెండు టిఎంసిల డెడ్ స్టోరేజి పెట్టి రెండవ పంటకు నీళ్లు విడుదల చేసిన పరిస్థితి వుందన్నారు. నాన్‌డెల్టా రైతాంగాన్ని నిర్లక్ష్యం చేసి ఈ నీటిని మద్రాస్‌కు తరలించాలన్న దురాలోచన ప్రభుత్వానికి వున్నట్లు కనపడుతుందన్నారు. నాన్‌డెల్టా రైతాంగానికి నీటిని విడుదల

కొరవ 11వ పేజీలో

పన్నుల్లో నెల్లూరు ఫస్ట్

ఈ ఆర్థిక సంవత్సరంలో నెల్లూరు డివిజన్ వాణిజ్యపన్నులశాఖ అత్యధికంగా పన్నులు వసూలుచేసి రాష్ట్రంలో ప్రథమస్థానంలో నిల్చిందని ఆ శాఖ డిప్యూటీ కమిషనర్ రేవతి రోహిణి చెప్పారు. 2తేది పొగతోటలోని తన కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. గత ఏడాది నవంబర్ వరకు నెల్లూరు డివిజన్‌లో

కమీషనర్ రోహిణి

48 కోట్ల64 లక్షల రూపాయలు పన్నులుగా వసూలు చేయగా, ఈ యేడాది 62కోట్ల 63లక్షలు వసూలు చేశామన్నారు. వ్యాపారస్తులు స్వచ్ఛందంగా ముందుకువచ్చి పన్నులు కట్టాలన్నారు. పన్నులు వసూలు చేయడానికి సహకరించిన కార్యాలయపు, ఫీల్డు సిబ్బందిని ఆమె ప్రశంసించారు. సమావేశంలో ఆ శాఖ అసిస్టెంట్ కమిషనర్ జి. గోపాల్ కూడా పాల్గొన్నారు.

మూలాపేటలో అన్నదానం

నెల్లూరు మూలాపేటలోని సరస్వతీ సమాజంలో ప్రముఖ పండితుడు. మోపూరు వేణుగోపాలయ్య గత కొన్ని రోజులుగా చేస్తున్న భాగవత ప్రవచనంలో 29తేది రుక్మిణీ కళ్యాణఘట్టం పూర్తయ్యింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సమాజం అధ్యక్షులు తిరుమలశెట్టి ఆంజనేయులు, కార్యదర్శి ఎమ్వీ రామారెడ్డి, కొండా వెంకటస్వామి రెడ్డి, భూపతి రాఘవయ్య, రంగనాయకులు, బలరామయ్య, ఎన్‌సి. గుప్త, కరిమద్దెల నరసింహారెడ్డి, పసుపులేటి శ్రీరాములు, రావూరు బాబూరావు తదితరులు పాల్గొన్నారు. అన్నదానానికి సహకరించిన టి. ఆంజనేయులు, కొండా వెంకటస్వామి రెడ్డిలను సమాజం కార్యకర్తలు సన్మానించారు.



నెల్లూరు 31వార్డులో జన్మభూమి కార్యక్రమంలో మంజూరైన సిమెంటు రోడ్డు పనిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానందరెడ్డి, ప్రక్కన ఆ వార్డు కౌన్సిలర్ పులిమి శైలజ కూడా వున్నారు.

ఈ చావుకు భాద్యులెవరు?

జిల్లా కలక్టరేట్‌లో ఫైళ్లు నత్త నడకను మించి ఘోరంగా నడుస్తున్నాయి. ఇక్కడ పేరుకపోయిన ఫైళ్లను క్లియర్ చేసే తీరిక కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్వోలలో ఎవరికీ లేకపోవడంతో లెక్కకుమించిన ఫైళ్లు పరిష్కారానికి ఎదురుచూస్తున్నాయి. ఫైళ్ల నత్త నడక ఓ వ్యక్తి నిండు ప్రాణం తీసింది. ఓ కుటుంబం పూర్తిగా వీధిన పడిపోయింది. నెల్లూరు బాలాజీనగర్‌కు చెందిన చేవూరి వెంకటకృష్ణమూర్తి సివిల్ సప్లయిస్ గ్యాస్ డెలివరీ కాంట్రాక్టర్‌గా పనిచేసేవాడు. దీనికిగాను అతను లక్షలాది రూపాయల సెక్యూరిటీ డిపాజిట్, బ్యాంక్ గ్యారెంటీ చెల్లించాడు. సిలిండర్లకు కొంతమొత్తం చెల్లించాల్సి వుండడంతో గత ఏడాది అతనికి నోటీసు ఇచ్చారు. ఈ మొత్తాన్ని అతను ఈ ఏడాది జనవరిలోనే చెల్లించాడు. అయినా అతని కాంట్రాక్ట్ బకాయి కట్టిన మరుసటిరోజే రద్దుచేశారు. ఈ విధంగా కాంట్రాక్ట్ రద్దుచేయడం అన్యాయమని జిల్లా అధికారులకు పలుసార్లు కలసి విన్నవించినా అతనిగోడు పట్టించుకున్నవారు లేరు. కనీసం తన డిపాజిట్, ట్రాన్స్‌పోర్టు బిల్లు ఇవ్వమని పౌరసరఫరాలశాఖ కార్యాలయం ముఖ్యఅధికారి గోపాలకృష్ణను ఎన్నిసార్లు కలిశాడో లెక్కే లేదు. మధ్యతరగతీయుడు కావడం, వున్న వ్యాపారం ఆగిపోవడంతో అప్పులపాలయ్యాడు. పిల్లల చదువు తాలూ ఫీజు కట్టలేని స్థితిలో స్కూల్ కూడా మాన్పించాడు. భార్యాబిడ్డలను పోషించలేని స్థితిలో ఆమెను పుట్టింటికి పంపేసి తనకు రావాల్సిన మొత్తం కోసం ప్రతి నిత్యం కలక్టరేట్‌లోని పౌరసరఫరాల కార్యాలయం, జాయింట్ కలెక్టర్ ఛాంబర్ల వద్దే కాలే కడుపుతో తిరిగి తిరిగి అలసిసొలశాడు. ఎవరో ఇచ్చిన సలహాతో మంత్రి చంద్రమోహన్‌రెడ్డిని, జిల్లా కలెక్టర్‌ను కలిసినా ప్రయోజనం లేకుండా

అమాయకుడి ప్రాణం ఖరీదు అధికారుల నిర్లక్ష్యం

పోయింది. శనివారం రాత్రి చివరగా జాయింట్ కలెక్టర్ రావత్‌ను కలిస్తే డబ్బులు గిబ్బులు లేవని అయన విసుక్కోవడంతో వున్న చివరి ఆశ అదృశ్యమయ్యి ఆదివారం వేకువజామున విజయ మహల్ గేటువద్ద రైలుపట్టాలపై శవమయ్యాడు. ఈ విషయం తెలిసిన వెంటనే అధికారులు అతనికి రావాల్సిన లక్షా25 వేల చెక్కు పాత తేదీలతో తయారుచేసి ఈ వ్యవహారంలో తమ తప్పేమి లేదని లోకానికి చాటే నీచ ప్రయత్నం చేశారు. అధికారులకు కనీసపాటి మానవత్వం లేకుంటే ఎలా?

కల్తీ ఎరువుల తయారీదారులపై 420 కేసా?

జిల్లాలో సంచలనం సృష్టించిన కల్తీ ఎరువుల తయారీ కేసులో ముద్దాయిలపై సాధారణ సెక్షన్ 420 కింద కేసు నమోదు చేయడాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా గర్హించింది. వెంటనే ఈ సెక్షన్‌ను మార్చి నిత్యావసర వస్తువుల దుర్వినియోగం చట్టప్రకారం తిరిగి కేసు నమోదుచేసి ముద్దాయిలను అరెస్ట్ చేయాలన్నారు. ఈ విషయమై 2తేది నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్ దగ్గర నిరసన తెలియజేసిన కాంగ్రెస్‌నాయకులు ఈ మేరకు ఒక వినతిపత్రాన్ని ఎస్పీ రాజేంద్రనాథ్‌రెడ్డికి సమర్పించారు. దీనిపై సంతకం చేసిన వారిలో ఎమ్మెల్యే బ్రదర్స్ వివేకానందరెడ్డి, రామనారాయణరెడ్డి, జి.ప. ఛైర్మన్ చెంచలబాబు, డిసిసి అధ్యక్షుడు సివిశేషారెడ్డి వున్నారు.

కొత్త హాలుపై మళ్లీ కబ్జా కన్ను

నెల్లూరు పట్టణ నడిబొడ్డులో కోట్లాది రూపాయలు విలువచేసే వక్ఫ్ బోర్డు స్థలాన్ని ప్రభుత్వ నియమ నిబంధనల ముసుగులోనే రాజమార్గంలో కాజేయ్యడానికి మరలా తెరవెనుక ప్రయత్నాలు మొదలయ్యాయి. గతంలో ఈ విషయమై పత్రికల్లో వార్తలు రావడంతో కొన్నాళ్లు గమ్మునుండిపోయారు. కాని ఈ స్థలాన్నిఎలాగైనా చేజిక్కించుకొని అమ్మకం చేయాలన్న బ్రోకరు మాత్రం కొన్ని రాజకీయ శక్తులద్వారా, ఈ వ్యవహారానికి ముందు పెట్టుబడి పెట్టే వ్యక్తులను మళ్లీ హైదరాబాద్‌లోని వక్ఫ్ కార్యాలయానికి ఇటీవల తీసుకెళ్లినట్లు తెలిసింది. దరిదాపులు ఒకటిన్నర ఎకరా వున్న ఈ స్థలం ప్రస్తుతం అంకణం మార్కెట్ విలువ లక్షరూపాయలు. వక్ఫ్ బోర్డులో మతలబు చేసుకొని ఈ స్థలాన్ని నెల్లూరులో ఈ మధ్య కూటినీళ్లకు దక్కించుకొన్న వక్ఫ్ స్థలాలమాదిరే కొట్టేయ్యాలన్నది కొందరి యత్నం. వక్ఫ్‌బోర్డు మసీదు స్థలాలను నెల్లూరులో బహిరంగంగా ఆక్రమించిన వ్యక్తులపై ఇటీవల కాలంలో కనీస చర్యలు లేకపోవడంతో కబ్జాదారులు తెరవెనుక ప్రయత్నాల్లో మునిగి తేలుతున్నారు.

గన్‌మెన్ల చేత చాకిరి చేయిస్తున్న నాయకులు!

ప్రభుత్వం ప్రజాప్రతినిధుల ప్రాణ రక్షణ కోసం గన్‌మెన్లను ఏర్పాటుచేస్తే

నెల్లూరు సంగతులు

వారిని ప్రజాప్రతినిధులు తక్కువచూపు చూస్తూ, వారిచేత నానాచాకిరి చేయిస్తున్నారు. నెల్లూరు, కోవూరు ఎమ్మెల్యేలు వివేకానందరెడ్డి, ప్రసన్నకుమార్‌రెడ్డిలను మినహాయించి మిగతా ఎమ్మెల్యేలు, ఎమ్వీ రాజేశ్వరమ్మకు ఇద్దరేసి చొప్పున గన్‌మెన్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. జిల్లాపోలీసు కార్యాలయం నుంచి 20

కొరవ 11వ పేజీలో



ఉక్కాల పుత్రుడు పరమనీచుడు

అధికార దర్పం మితిమీరిన మదం

నెల్లూరు ఎమ్మెల్యే ఉక్కాల రాజేశ్వరమ్మ పుత్రరత్నం రూపేష్ దాదాగిరి తనంతో చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు అల్లాడి పోతున్నారు. అమ్మ అధికార పార్టీ నాయకురాలన్న అహంకారంతో పుత్రుడు బరితెగించి వీధినపడి రౌడీయిజం వృత్తిగా బ్రతుకుతున్నాడు.ఒక రైతు తనకు జరిగిన పంటనష్టానికి పరిహారం యివ్వమన్నందుకు ఆగ్రహించిన రాజేశ్వరమ్మ ముద్దుల కుమారుడు ఉక్కాల రూపేష్ ఆ రైతుపై సాగించిన గుండాయిజం ఆ గ్రామంలో అలజడి సృష్టించింది. రాజేశ్వరమ్మ కుటుంబ సభ్యులు దగ్గ[illegible]ండలం అయితం పాడు గ్రామంలో ఇటీవల పొలం కొన్నారు. దాని పక్కనే వున్న 60 సెంట్లు పోరంబోకు శివాయి వుంది. అందులో స్థానికరైతు మినుము చల్లుకొని సాగు చేస్తుండే వాడు. దీనిని గమనించిన ఎమ్మెల్యే కుమారుడు రూపేష్, ఆ పోరంబోకు భూమి మా స్థలం పక్కన వుంది కాబట్టి మేము ఆక్రమించాలి. నీవు ఎవడివిరా అంటూ పంటపొలాన్ని ట్రాక్టరుతో దున్నించి తన పొలంలో కలిపేసుకొన్నాడు. అంతవరకూ బాగానేవుంది. దున్నేసిన పొలంలో తను నష్టపోయానని పరిహారం యిప్పించండని రైతు అడగడంతో ఎమ్మెల్యే కుమారుడికి ఆగ్రహం కట్టలు తెంచుకొంది. పత్రికలలో రాయలేని బాషతో నీనెవరో తెలుసా నా కొడకల్లారా, నేను తలుచుకుంటే ఒక్కొక్కనా కొడుకును లాకప్‌లో వేయించి తాట తీయిస్తానని హెచ్చరించాడట. చేసిన

కొరవ 12 పేజీలో



నెల్లూరు టౌన్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ కోటమిట్టలోని షాదీ మంజిల్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎస్వీ రాజేంద్రనాథ్‌రెడ్డి, దేవకుమార్‌రెడ్డి, ఆసిఫ్‌ఖాన్, సల్మా, సందాని, హుస్సేనీ, అల్లాబక్షు తదితరులున్నారు.

ఎల్లసిరికి 50లక్షల "సిరి"

సొసైటీ రుణాలు గుటకాయ స్వాహా

జిల్లా తెలుగుదేశం పార్టీ అడహాక్ కమిటీ కన్వీనర్ ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి భార్య సరోజనమ్మ అధ్యక్షురాలిగావున్న గూడూరు రూరల్ మండలం చెన్నూరు అగ్రికల్చరల్ సొసైటీలో భారీస్థాయిలో వ్యవసాయరుణాలు స్వాహా చేసినట్లు తెలిసింది. ఈ సొసైటీలో సభ్యులైనవారి పాసు పుస్తకాలన్నీ ఎల్లసిరి తనవద్ద అట్టి పెట్టుకొని 50 లక్షల మేర రుణాలు మంజూరు చేయించుకొన్నారు. వీటిని లబ్ధిదారులకు ఆయన ఇవ్వలేదు. నోరుగల కొందరికి మాత్రమే ఇచ్చారు. పెరిమిటి గుండాచారి అనే వ్యక్తి ఈ సొసైటీలో రుణంకోసం97లో దరఖాస్తు చేసుకోగా నాలుగువేల రూపాయలు మంజూరయ్యాయి. ఈ మొత్తంలో 1400 రూపాయలు మాత్రమే ఇచ్చారు. మిగతామొత్తం ఏమయ్యిందో దేవుడి కెరుక? కాని గుండాచారికి మాత్రం తీసుకొన్న రుణానికి వడ్డీతో కలిసి 20వేల య్యిందని ఆ మొత్తాన్ని వెంటనే కట్టమని నోటీసు అందింది. తనకు జరిగిన అన్యాయాన్ని ఆయన ధైర్యంగా సహకార శాఖ ఉన్నతాధికార్లకు ఫిర్యాదు చేసినా పట్టించుకొన్నవారులేరు. ఇటువంటి నోటీసులు వచ్చిన పలువురు ఎల్లసిరికి భయపడి నోరు మెదపడంలేదు. ఈ సొసైటీలో రుణాలిచ్చే సమయంలో షేరుధనం, ప్రవేశరుసుం కింద వసూలుచేసే మొత్తాలకు సైతం రశీదు లివ్వడంలేదు. పాపం సరోజనమ్మ పేరుకు మాత్రమే అధ్యక్షురాలు. పెత్తనమంతా ఎల్లసిరి వారిదే. సొసైటీలో పనిచేసే ఉద్యోగులంతా ఎల్లసిరి వారి దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఇక్కడ పనిచేయాల్సిందే. ఆయన చేసే తప్పిదాలకు సైతం ఎన్నోసార్లు ఉద్యోగులు శిక్షననుభవించిన సాదృశ్యాలున్నాయి. సొసైటీలో50లక్షల కైంకర్యం గూర్చి సొసైటీ సభ్యులు, జిల్లా ఉన్నతాధికార్లు, సహకార శాఖాధికారులకు ఫిర్యాదు చేసినా ఇంత వరకు విచారించిన పాపాన పోలేదు. పదిమందికి ఆదర్శంగా వుండాల్సిన జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకుడే బినామి పేర్లతో రుణాలు కాజెయ్యడం ధర్మమా?

ఒకరి అప్పు కట్టిస్తే... నీకప్పిస్తా!

ఒకవైపు నిమ్మసాగును నమ్ముకొని నిలువునా మునిగిపోయి, మరోవైపు మెట్టపైరు వేసి దిగాలుపడిన రైతులు పంట రుణాలకోసం బ్యాంకును ఆశ్రయిస్తే అక్కడి అధికారి మాటలు రైతులను గందరగోళ పెడుతున్నాయి. చేజెర్ల మండలం ఆదూరుపల్లిలోని 'పినాకినీ గ్రామీణ బ్యాంకు'కు ఎవరైనా రైతులు వెళ్లి పంటరుణం కావాలని అడిగితే, అక్కడి మేనేజర్ మీకు రుణం ఇవ్వాలంటే మా ఊరిలో ఎవరైనా ఎగవేసిన

కొరవ 7వ పేజీలో

కిరాతకులు చచ్చారు

జిల్లావార్తలు

ఆత్మకూరు మండలం నర్సాపురం గ్రామంవద్ద ఆదివారం తెల్లవారుజామున పోలీసు ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు హతులయ్యారు. హతులు కరేటి రవి సురేష్, పెయ్యల సుబ్బారావు ఇటీవల ఆత్మకూరులో జరిగిన చిన్నపిల్లల కిడ్నాప్ కేసులో ప్రధాన నిందితులు. రవిసురేష్‌ది కడపజిల్లా బద్వేలు. బాగా చదువుకున్న వాడే; కాని వ్యసనాలు అతని జీవనశైలిని మార్చేశాయి. పెయ్యలసుబ్బారావు, సురేష్ మేనల్లుడు. ప్రకాశంజిల్లా ఎర్రగొండపాళెం మండలం గంజివారిపల్లెవాసి. వీళ్లను అనుమసముద్రంపేటలో టీచరుగా పనిచేసే లక్కు నాగరాజారెడ్డి ఆత్మకూరు పిలిపించి చిన్నపిల్లల డాక్టర్ పద్మనాభ రెడ్డి కుమారుడు సుషాంత్‌ను, పెంకాయల వ్యాపారి రత్నం కుమారుడు దినేష్‌ను పావుగా వాడి కిడ్నాప్ చేశారు. మార్గమధ్యంలో దినేష్‌ను పాశవికంగా హత్య చేసి, శవాన్ని పెట్రోల్‌పోసి కాల్చేశారు. పోలీసులు మరుకుగా స్పందించడంతో ఈ కేసులో నిందితులు త్వరగా దొరికిపోయారు. సుషాంత్‌ను కిడ్నాపర్ల చెర నుంచి విడిపించగలిగారు. ఈ కేసులో ప్రధాన నిందితులు రవిసురేష్, సుబ్బారావును రాజమండ్రికి సమీపంలో కొవ్వూరులో దొరికారని వీరిని ఆత్మకూరు తీసుకువస్తుండగా వ్యాన్‌లోని కానిస్టేబుల్ తుపాకి లాక్కొని కాల్పులు జరుపబోగా, తాము జరిపిన ఎదురుకాల్పుల్లో ఇద్దరూ మరణించారని పోలీసులు చెబుతున్నారు. తమపై ఏమిటంటే పోలీసులు కరుడుగట్టిన నేరస్తులని చెబుతున్న వీరిద్దరిపై చిన్నపిల్లల కిడ్నాప్ కేసు తప్ప మరోకేసు ఏ పోలీస్ స్టేషన్‌లోనూ దాఖలు కాకపోవడం విశేషం. వీరస్తులు నెల్లూరులో పోలీసుల పద్ద లొంగిపోతే పొదలకూరు రోడ్డులోని పోలీస్ ఫైరింగ్ రేంజ్‌పద్ద కాల్పించి, సూర్యాపురం దగ్గర తెచ్చిపడే కారస్ కథనం వినిపిస్తోంది. ఈ ఎన్‌కౌంటర్ పట్ల ఆత్మకూరు ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

బ్రిడ్జి కట్టరు పట్టాలు దాటితే కేసు!

గూడూరు రెండవ పట్టణ ప్రాంత ప్రజలు, తూర్పు గూడూరుకు రావాలంటే రైలు పట్టాలు దాటాల్సిందే. ప్రజలు పట్టాలు దాటకుండా ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మిస్తామని నేతలు ఏళ్ల తరబడిగా చేస్తున్న వాగ్దానం కార్యరూపం దాల్చలేదు. అయితే గత పదిపేను రోజులుగా స్టేషన్‌వద్ద ఆగివున్న రైళ్లకింద దూరి పోతున్నారని, రైలు పట్టాలు తరచూ

కొరవ 12వ పేజీలో

చక్కెర వ్యాధికి చక్కని చికిత్స చేసి....

డిసెంబర్ 9వ తేదికి 4వ సంవత్సరంలోకి అడుగిడుతున్న శుభ సందర్భాన మా అభివృద్ధికి సహకరించిన సహ డాక్టర్లకు, మిత్రులకు మా ధన్యవాదాలు.

ఈ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా "ఉచిత చక్కెర వ్యాధి వైద్య శిబిరం" మా హాస్పిటల్ నందు 9-12-2002 (సోమవారం) నిర్వహించబడును.

మా ప్రత్యేకతలు

- అడ్మిషన్ లేకుండా షుగర్‌ను తగ్గించడం
- ప్రతి శుక్రవారం రూ.300/-లకే షుగరు శాతం, కిడ్నీ, గుండె మరియు కంటి పరీక్షలు చేయబడును.
- ఆటో అనలైజర్‌తో అన్ని రకములైన రక్తపరీక్షలకు తక్కువ సమయంలో ఖచ్చితమైన రిపోర్టులు.
- సింహపురి పట్టణమున మొట్టమొదటిసారిగా Micromat II Haemoglobin A_1C instrumentతో HbA_1C Level (రక్తంలో గత మూడు నెలలుగా షుగరు శాతం) క్షణాల్లో కనుక్కోవడం.
- ఎలీసా రీడర్‌తో ప్రతిరోజూ హార్మోన్ పరీక్షల నిర్వహణ, (థైరాయిడ్, FSH, LH, Prolactin etc.,)
- థైరాయిడ్ వ్యాధిగ్రస్తులకు చికిత్స.
- ఎదుగుదల లేని వారికి చికిత్స.
- అవాంఛిత రోమాల నివారణకు చికిత్స.
- ఋతుచక్ర సమస్యలకు చికిత్స.
- స్థూలకాయానికి చికిత్స
- సంతానం లేని వారికి చికిత్స
- డయాబెటిక్ Foot కేసులకు ప్రత్యేక చికిత్స.



డా॥ పి.మీనాక్షి సుందరి ఎం.డి.,
షుగర్ & హార్మోన్ వ్యాధుల స్పెషలిస్ట్,
లైఫ్ మెంబరు: ఎండోక్రైనాలజీ సొసైటీ ఆఫ్ ఇండియా
మెంబర్: R.S.S.D.I
ఎక్స్ రెసిడెంట్: స్విమ్స్, తిరుపతి

మీనాక్షి చక్కెర వ్యాధి & హార్మోన్ వ్యాధుల సెంటర్
గాంధీనగర్, సండేమార్కెట్ దగ్గర,
పంజాబ్ నేషనల్ బ్యాంక్ ప్రక్కన, పాగతోట,
నెల్లూరు-1. ఫోన్: 2336468

నెల్లూరు వుబ్బోట్లు

సమాచారమంత్రి

క్యాబినెట్ సమావేశం రద్దు కావడంతో సమాచారమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి 5తేది నెల్లూరు వచ్చారు. నాలుగు రోజులపాటు జిల్లాలోనే వుంటారు.

సెలవులో కలెక్టర్

జిల్లా కలెక్టర్ అనంతరాము 4 తేది సెలవుపెట్టి స్వరాష్ట్రంలోని మైసూరుకు బయలుదేరి వెళ్లారు. సోమవారం తిరిగి నెల్లూరు వస్తారు.

నడిరోడ్డులో నరికిచంపాడు

నడవడిక సరిగాలేని భార్యను నడిరోడ్డో నరికి చంపిన ఉదంతం గురువారం నెల్లూరులో సంచలనం సృష్టించింది. హంతకుడు చాన్‌బాషా నేరుగా రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. అనంతసాగరం గ్రామానికి చెందిన హసీనా పెళ్లైన తర్వాత భర్తను వదిలేసి జాకీర్ హుసేన్ నగర్‌లో వుంటుండేది. ఇక్కడ బేల్దారు పని చేసే చాన్‌బాష ఈమెను రెండవపెళ్లి చేసుకొన్నాడు. ఆరునెలల క్రిందట హసీనా, చాన్‌బాషాకు చెప్పా పెట్టకుండా బెంగుళూరు వెళ్లిపోయి వ్యభిచారవృత్తిలోకి దిగి బాగా సంపాదించింది. ఈ విషయాన్ని చాన్‌బాషా పసికట్టాడు. బుధవారం బెంగుళూరునుంచి బయలుదేరే సమయంలో భర్తకు ఫోన్ చేసి బస్సు దగ్గరకు రమ్మంది. బస్టాండ్‌నుంచి హసీనాను ఓ మాట అనకుండానే చాన్‌బాష ఇంటికి తీసుకొచ్చాడు. ఈ ప్రాంతంలోని తన సోదరి ఇద్దకు వెళ్లి పండుగకు అనంతసాగరం వెళ్లాలని హసీనా చెప్పి వస్తుండగా నడిరోడ్డో నిలబెట్టి గొంతు కోసేశాడు. రక్తస్రావం ఎక్కువ కావడంతో హసీనా అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది.

నిప్పంటించుకొన్న యువతి

నెల్లూరు కపాడిపాళెం తెలుగు వీధిలో కాపురముంటున్న అరవ విజయ (25) గురువారం ఉదయం ఒంటిమీద కిరోసిన్ పోసుకొని నిప్పంటించు కొంది. శరీరం తీవ్రంగా కాలిపోవడంతో చావు బతుకుల మధ్య పెద్దాస్పత్రిలో కొట్టు మిట్టాడుతూంది. మూడవపట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రికార్డుస్థాయిలో పొదుపు

జిల్లా చిన్నమొత్తాల పొదుపు సంస్థ పొదుపు పండుగను పురస్కరించుకొని జిల్లాలో రికార్డుస్థాయిలో 17కోట్లు పొదుపు చేశారు. పొదుపు మేళాలో జిల్లా టార్గెట్ 14కోట్లు. దీన్నిమించి అదనంగా మూడు కోట్లు సాధించడంలో పొదుపు మొత్తాల స్పెషల్ తహసీల్దార్ అరుణకుమారి గట్టికృషి చేశారు. అయితే జిల్లా అధికారులంతా సహకరించడంతో ఇంత మొత్తం సాధించడం సాధ్యమైందంటున్నారామె. నెల్లూరు డివిజన్‌లో 10కోట్ల 81లక్షల 26వేల 808రూపాయలు, గూడూరు డివిజన్‌లో మూడు కోట్ల 18లక్షల 99వేల 600రూపాయలు, కావలి డివిజన్‌లో 3కోట్ల 50 లక్షల 25వేల 500రూపాయలు పొదుపు చేసినట్లు వివరించారు. ఇదే స్ఫూర్తితో జిల్లాకు 2002-2003 సంవత్సరానికి కేటాయించిన టార్గెట్ 80 కోట్ల సాధనలో ఇప్పటి వరకు 48కోట్లు సాధించామని మిగతా మొత్తం పొదుపుకు ప్రజలు సహకరించాలన్నారు.

నెల్లూరులోనే కల్తీ ఎరువుల సూత్రధారి

అల్లీపురం కల్తీ ఎరువుల తయారీ కేసులో ప్రధమ ముద్దాయి రంగారావు గత రెండువారాలుగా పోలీసులకు చిక్కకుండా తిరుగుతున్నాడు. నెల్లూరులోని ఓ అధికారపార్టీ నేత ఇంట్లో తలదాచుకొంటున్న రంగారావు ఇక్కడినుంచే యాంటిసిపేటరీ బెయిల్‌కోసం ముమ్మర యత్నాలు చేస్తున్నాడు. ఈ మేరకు అతని అనుచరులు టౌన్‌లోని ప్రముఖ లాయర్లను ఈ వ్యవహారమై కలిసినట్లు తెలిసింది. తనపై 420 కేసు పెడతారని తెలిసుంటే రంగారావు ముందుగానే పోలీసులకు దొరికిపోయేవాడనుకొంటాం.

ఇళ్లమధ్య బ్రాందీ షాపులు

నెల్లూరు పట్టణంలోని ఎక్సైజ్ పోలీసులు నిబంధనలను తుంగలో తొక్కి పెద్దమొత్తాలను ముడుపులుగా తీసుకొని ఎక్కడబడితే అక్కడ బ్రాందీ షాపులు పెట్టుకొనేందుకు అనుమతిస్తున్నారు. నాలుగు రోజుల కిందట పొదలకూరురోడ్డులోని పిండిమిల్లు సెంటర్‌లో ఓ బ్రాందీషాపుకు అనుమతిచ్చారు. ఈ షాపుకు 50 అడుగుల దూరంలోనే ఓ పాఠశాల వుంది. ఉమ్మారెడ్డిగుంట ప్రాంతంలో మినీ బైపాసు రోడ్డు పక్కనే ఇళ్ల మధ్య బ్రాందీ షాపుకు అనుమతిచ్చారు. ఎక్సైజ్ అధికార్ల దూకుడును నియంత్రించే జిల్లా ఉన్నతాధికారి లేకపోవడంతో వారు ఆడిందే ఆటగా పాడిందే పాటగా వుంది.

ఉచితవైద్య శిబిరం

నెల్లూరు సండే మార్కెట్ వద్దవున్న మానాక్షి చక్కెరవ్యాధి, హార్మోన్ వ్యాధుల సెంటర్ తృతీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని 9తేది ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ శిబిరంలో షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం వరకు రక్త పరీక్షలు చేసి మందులు ఉచితంగా అందజేస్తారు. షుగర్‌వ్యాధిగ్రస్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోమంటున్నారు డాక్టర్ మానాక్షి సుందరి.

కాంగ్రెస్ మైనార్టీసెల్ ఇఫ్తార్‌విందు

నెల్లూరు టౌన్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ రంజాన్ ఉపవాస దీక్షలను పురస్కరించుకొని 3 తేది కోటమిట్టలోని షాదీ మంజిల్‌లో ఇఫ్తార్‌విందు ఇచ్చింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఎస్పీ రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ మహ్మద్‌ప్రవక్త, శ్రీరాముడు, ఏసుక్రీస్తు ప్రజలందరూ సుభాంతులతో జీవించాలని కోరుకొన్న విషయాన్ని అందరూ నిత్యం గుర్తుంచుకోవాలన్నారు. మౌల్వీ జాకీర్ సాహెబ్, డిసిసి అధ్యక్షుడు సివి శేషారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కెవి. సుబ్బారెడ్డి, దేవకుమార్‌రెడ్డి, మునిసిపల్ వైస్ ఛైర్మన్ సందానిబాష మైనార్టీ సెల్ నాయకులు హుస్సేనీ, ఆసిఫ్‌పాషా, పలు కౌన్సిలర్లు, అన్నిమతాలకు చెందిన 700 మంది పైగా ప్రతినిధులు ఈ విందులో పాల్గొన్నారు.

వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు

ప్రపంచ మానవ హక్కుల రక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖ, మానవహక్కుల సేవాసమాజ్ సంయుక్తంగా 10 తేది వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తాయి. టౌన్‌హాల్‌లో ఆ రోజు మధ్యాహ్నం రెండు గంటలకు ఈ పోటీలు జరుగుతాయి. వ్యాసరచన పోటీలో అంశాలు భారత పౌరుని హక్కులు - బాధ్యతలు, వినియోగదారుని హక్కులు- బాధ్యతలు, కాలుష్యం - నివారణ, పోటీల్లో ఎవరైనా పాల్గొనవచ్చు. వ్యాసరచన పోటీలు తెలుగు, ఇంగ్లీషులో ప్రాయవచ్చుంటున్నారు. విజేతలకు 24తేది జరిగే జాతీయ వినియోగదారుల రక్షణ దినోత్సవంలో బహుమతులిస్తారు.

తటస్థులకు తెలుగుదేశం సభ్యత్వం

ఏ పార్టీలో కూడా సభ్యత్వం తీసుకోకుండా తటస్థంగా వుండే మేధావులు, వైద్యులు, న్యాయవాదులను తెలుగుదేశం పార్టీలో చేర్చుకొనేందుకు ప్రత్యేక కార్యక్రమం రూపొందించినట్లు జిల్లా పార్టీ కన్వీనర్ ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి చెప్పారు. తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో పార్టీ సభ్యత్వ కార్యక్రమం పండుగలా జరుగుతూందన్నారు. ఎప్పుడూలేని ఈ విధంగా ఈ సారి పెద్ద సంఖ్యలో అన్నివర్గాలప్రజలు సభ్యత్వం తీసుకొన్నారన్నారు.

క్రీడలపై ఆసక్తి కల్పించేందుకు కృషి

యువతలో క్రీడలపై ఆసక్తిని కల్పించి వారి ప్రతిభ వెలికితీసి వారు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో పేరు ప్రఖ్యాతులు తీసుకవచ్చేందుకు రాష్ట్రప్రభుత్వం విశేష కృషి చేస్తుందని జిల్లాకలెక్టర్ అనంతరాము పేర్కొన్నారు. సోమవారం ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో హైదరాబాద్‌లో ఈ నెలలో జరిగే జాతీయ క్రీడలను పురస్కరించుకొని క్రీడాజ్యోతిని వెలిగించి, ర్యాలీ

తొరవ 7వ పేజీలో

ఖాళీ స్థలం అమ్మబడును

నెల్లూరు వేదాయపాళెం - ఆటోనగర్ అనుకుని - మనుమసిద్ధినగర్ నందు 22వ నెంబరు ప్లాటు 37అంకణములు అమ్మకమునకు కలదు.

ఫోన్స్: 2325910
2331945

ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్

నెల్లూరు జిల్లా, మైపాడు వద్ద బీచ్ రిసార్ట్ & రిక్రియేషన్ సౌకర్యాల అభివృద్ధి నిమిత్తం 'ఆసక్తివ్యక్తీకరణ'కు ఆహ్వానం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యొక్క ఒక ప్రధానమైన కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (APTDC) ఆంధ్రప్రదేశ్‌లో టూరిజం అభివృద్ధిలో నిమగ్నమై యున్నది. నెల్లూరు జిల్లా, మైపాడు వద్ద ఖాళీ స్థలంతో పాటు ప్రస్తుత పినాకినీ గెస్ట్‌హౌస్ అభివృద్ధి కొరకు పేరొందిన సంస్థలను ప్రీ క్వాలిఫై చేయాలని APTDC భావిస్తోంది. ఈ గెస్ట్‌హౌస్ మరియు స్థలం మైపాడు బీచ్ సమీపాన & నెల్లూరు నుండి 25 కి.మీ. దూరంలో, చక్కని రోడ్డు మార్గమున ఉన్నది.

గెస్ట్‌హౌస్‌ను మరియు ఇతర రిక్రియేషనల్ సౌకర్యాలను అభివృద్ధి చేసి, నిర్వహించుటకు ప్రైవేట్ రంగంలోని నిబద్ధతగల పార్టీల కొరకు APTDC అన్వేషిస్తున్నది. ప్రస్తుతం గెస్ట్‌హౌస్ గల ప్రాంతం మొత్తం ఏరియా 1800 చ.మీటర్లు. నిర్మిత స్థలం 500 చ.మీటర్లు. అదనంగా ప్రస్తుత గెస్ట్‌హౌస్ నుండి సుమారు 500 మీటర్ల దూరంలో బీచ్ వెంట 7 ఎకరాల ఖాళీ స్థలం ఉన్నది. ఖాళీ స్థలాన్ని మరియు ప్రస్తుత గెస్ట్‌హౌస్‌ను 20 సంవత్సరాల వ్యవధికి లీజ్ పద్ధతిపై షార్ట్ లిస్ట్ బిడ్డర్‌కు APTDC అప్పగిస్తుంది.

అతిథ్య పరిశ్రమ రంగంలో గతానుభవంతో పాటు ఆర్థిక స్థిరత, నిరూపిత సమర్థత గల పేరొందిన ఆర్గనైజేషన్లు, కార్పొరేట్ సంస్థలు, జాయింట్ వెంచర్లు లేదా కన్సార్షియంల నుండి "ఆసక్తి వ్యక్తీకరణ" (EOI)ను APTDC ఆహ్వానిస్తూంది. దిగువ వివరాలతో EOI, దిగువ పేర్కొనిన వ్యక్తులకు, 16-12-2002లోగా ఆఫీసు వేళలలో చేరునట్లు పంపవలెను.

★ లీజర్/రిక్రియేషన్ సౌకర్యాల యొక్క అభివృద్ధి నిర్వహణ & మెయింటినెన్స్‌లో అనుభవం.
★ ప్రాజెక్టు యొక్క ప్రతిపాదిత అంశాంతో సహా ప్రాజెక్టుకు అప్రోచ్.
★ ప్రాజెక్టు యొక్క అంచనా వ్యయం.
★ ప్రాజెక్టు అమలు కొరకు కార్యాచరణ ప్రణాళిక & ఆర్కిటెక్ట్స్, కాంట్రాక్టర్స్, ఎక్విప్‌మెంట్ సప్లయిదారులు, ఇతర స్పెషలిస్టులు వగైరా లాంటి ఇతర సంబంధిత అనుబంధ అంశాలు.
★ మద్దతు డాక్యుమెంట్లతో ప్రమోటర్ యొక్క ఆర్థిక పటిష్టత.
★ ఆర్థిక పటిష్టతకు ప్రతిపాదిత మార్గం.

"ఆసక్తి వ్యక్తీకరణ" దాఖలు & ఇతర వివరాలకు దిగువ తెలిపిన వ్యక్తులను సంప్రదించవచ్చును.

ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్ (ప్రాజెక్ట్స్)
ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్
3వ అంతస్తు, FDC కాంప్లెక్స్,
AC గార్డ్స్, హైదరాబాద్-28.
ఫోన్: 040-55510131/23399416
ఫ్యాక్స్: 040-23319886

ది డివిజనల్ మేనేజర్
ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్
H.No: 26/II/1613, పోలీసు ఆఫీసు రోడ్,
కస్తూర్బా కూడలి ఎదురుగా,
దర్గామిట్ట, నెల్లూరు-3
ఫోన్: 0861-2306089

సం/-
ఛైర్మన్ మేనేజింగ్ డైరక్టర్

బాపట్ల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

H.M.O.P 56/2002


పాలేరు శింగయ్య - పిటీషనరు
పాలేరు ఐశ్వర్య - రెస్పాండెంటు

మూ: పాలేరు ఐశ్వర్య, (భర్త శింగయ్య),
తేరాఫ్: కుంచి సుబ్రహ్మణ్యం పురపు
చినసుబ్బలు, సర్వేపల్లి పోస్టు,
వెంకటాచలం మండలం,
నెల్లూరు జిల్లా, నెల్లూరు జెసిజెసి

నోటీసు

పై నంబరులో పిటీషనరు తరుపున డైవర్స్ పిటీషన్ దాఖలు చేయగా సదరు పిటీషన్ పైన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసు తానుకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు పేరు వక్షణేషన్ ద్వారా నోటీసు జారీ చేయించ మన్నారు గాన మీరు గాని మీ తరపున అడ్వకేటు గారు గాని ది20.12.2002 తేదిన ఉదయం 10.30గంటలకు పైకోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేనిచో మీ పరోక్షముగా తీర్పునము చేయబడునని ఇందు మూలముగా తెలియ జేయడమైనది.

పులిపాక రఘురాం
పిటీషనరు తరపు అడ్వకేటు, బాపట్ల



సంస్మరణ

మాకు అత్యంత ఆప్తులు, శ్రేయోభిలాషి,

కీ॥శే॥ వేనాటి మునిరెడ్డి గారి

(మాజీ N.D.C.C ఛైర్మన్, నెల్లూరు)

ప్రథమ వర్ధంతి సందర్భంలో వారిని సంస్మరిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

TV వసంతకుమార్‌రెడ్డి
ఆడిటర్, నెల్లూరు

అందలం

మొదటి పేజీ కొరవ

ఇవి పనికి ఆహారపథకం బియ్యం కావని; మిల్లర్లు నిజాయితీగా రైతుల నుంచి కొనుగోలు చేసినవని; అయితే వాటి నాణ్యత సరిగా లేనందువల్ల ఎఫ్‌సిఐ తీసుకోవడానికి నిరాకరించిందని; దానితో వాటిని తిరిగి మిల్లర్లకు ఇచ్చేస్తున్నామని అందమైన కాకమ్మకథ చెప్తున్నారు రెవిన్యూ అధికారులు. అవి కేవలం నాణ్యతలేని బియ్యం అయితే జూలైనుంచి, నాలుగు నెలలుగా నిర్ణయం ఎందుకు తీసుకోలేక పోయారు? ఇంత వివాదం చెలరేగిన తర్వాత, హడావుడిగా ఇప్పుడెందుకు వుత్తర్వులు తీసుకున్నారు?

ఇందులో పెద్దగా సందేహాలేమీ లేవు. ఇక ఎంతమాత్రం ఆలస్యం చేసినా ఏదో ఒక విచారణో లేక కోర్టు కేసో వచ్చిపైన బడితే బియ్యం దొంగవన్న సంగతి అధికారికంగా ధృవపడుతుంది; దొంగలెవరో తేల్చి చెప్పవలసి వస్తుంది. గోడౌన్ నుంచి వాటిని తరలించివేస్తే రేపు ఎంత పెద్ద కారణ జరిగినా భయం లేదు. ఆ ఉద్దేశ్యంతోనే రెవిన్యూ అధికారులు వీటి విడుదలకు ఉత్తర్వు చేశారన్నది స్పష్టం. అంటే జిల్లా అధికార యంత్రాంగం దొంగలతో చేయి కల్పిందన్నమాట. ఎంత ఘోరం? ఎంత సిగ్గులేని తనం? ఎంత దిగజారుడుతనం?

మూడవ కేసు - ఫోర్జరీ సిమెంట్‌ది; బాలాజీ స్టీల్స్ అండ్ సిమెంట్స్ అనే అంగడి యజమాని మల్లికార్జునరావు రెడ్‌క్రాస్ లెటర్‌హెడ్‌లు, వాటిపై సంతకాలు ఫోర్జరీ చేసి సబ్సిడీ ధరతో సిమెంటు తెప్పించి, లక్షల రూపాయల లాభం గడించిన కేసు అది. ఇందులో ప్రభుత్వానికి జరిగిన ఆర్థిక నష్టం ఏదీ లేకపోయినా; కలెక్టర్ నేతృత్వంలో నడిచే ప్రతిష్టాత్మకమైన స్వచ్ఛంద సంస్థను వ్యాపార ప్రయోజనాలకు దుర్వినియోగం చేయడం చిన్న నేరం కాదు. అయితే ఇందులోనూ రాజకీయవాదుల పలుకుబడి పైచేయి సాధించింది. ఆ మల్లికార్జునరావును పట్టుకోవడం పోలీసుల తరం కాలేదు. అతడు కూడా ఒక తెలుగు నేత ఇంట్లో సేదతీరుతున్నాడట. ఆ సంగతి ఆ కేసు దర్యాప్తు చేసే అధికారులకు తెలుసు. కాని పట్టుకొనే ధైర్యం లేదు. హైకోర్టులో బెయిల్ వచ్చిన తర్వాత తాను బయటకు వస్తానని ఆ ప్రబుద్ధుడు పోలీసులకు ఫోన్ చేసి మరీ చెప్పాడట. ఈ కేసు బయటపడగానే అతడికి చెందిన రెండు సిమెంటు అంగళ్లకు సీలు వేశారు పోలీసులు. కాని ఎంత వున్నత స్థాయి నుంచి ఎంత పెద్ద పత్తిడి వచ్చిందో కాని ఆ సీళ్లు వూడదీశారు. ఇందుకు వారికి ఎంత పెద్ద మొత్తం ముట్టి వుంటుందో వూహించుకోవచ్చు.

జిల్లా ప్రజానీకమంతటి దృష్టి పడిన కేసులలోనే పోలీసులు, ఇతర అధికారులు ఇంత లజ్జారాహిత్యంగా, ఇంత నీచంగా నేరస్తులతో కుమ్మక్కై నేరాలను నీరు కార్చివేయడం నిజంగా బాధాకరం. అంత దిగజారి పోవల్సిన అవసరం, అంత రాజకీయవాదులకు వూడిగం చేయవల్సిన అగత్యం వుందా అధికారులకు. కనీసం తమ అంతరాత్మ కైనా సమాధానం చెప్పుకోగలరా వీరు? దీని వల్ల ప్రజల దృష్టిలో తామెంత చులకనై పోతున్నామో; తమ గురించి జనం ఎంత నీచంగా మాట్లాడుకుంటారో అర్థం చేసుకోగలిగితే ఈ అధికారులు ఇట్లా ప్రవర్తించలేరు.

లోక్‌సభలో

మొదటి పేజీ కొరవ

కొనుగోలు చేసే కార్లు, మోటారు సైకిళ్లు, ట్రాక్టర్లను గ్రామీణ పరపతి క్రింద చూపించి దగా చేస్తున్నారు. రైతాంగం కోసం ఇందిరమ్మ ప్రారంభించిన గ్రామీణ బ్యాంకులు కూడా తతిమా వాటి వలె తయారై పోయాయి. రైతులకు చవకగా అప్పులివ్వడానికి నాబార్డు ఆరు శాతం వడ్డీకి రాష్ట్రాలకు నిధులు ఇస్తున్నది. కాని అవి రైతులకు చేరేటప్పటికి 16 నుంచి 18శాతానికి పెరిగి పోతున్నాయి. రైతాంగానికి బ్యాంకులు ఇచ్చే అప్పుల వసూలు 95శాతం వరకు వుంది; ఇంత నిజాయితీగా తీసుకున్న అప్పు తిరిగి కొట్టే రంగం పరిశ్రమలలో ఎక్కడైనా వుందా?

వ్యవసాయ రంగం తరపున కృషి జరపడానికి వ్యవస్థీకృత వేదిక ఏదీ లేదు; రైతుల కోసం పోరాడే వారే లేరు; మనమంతా రైతు కుటుంబాల నుంచి వచ్చిన వారమే; కాని పార్లమెంట్‌లో వారి గురించి ఉపన్యాసం చేసి, ఆ తర్వాత అంతా మర్చి పోతాము.

వ్యవసాయం పట్ల బ్యాంకుల దృక్పథం మారకపోతే దేశం చాలా నష్ట పోతుంది. రైతులు డిపాజిట్లు పట్టుకుని బ్యాంకుల చుట్టూ తిరుగుతుంటే, బ్యాంకులు అప్పులిస్తామని పరిశ్రమల చుట్టూ తిరుగుతున్నాయి. ఇందులో మార్పు రాకుంటే ఏదో ఒక రోజు రైతులు తిరగబడతారు; విప్లవం తీసుకుని వస్తారు. రైతులకు బ్యాంకుల నుంచి అప్పు కావాలంటే నగలు కుదువ పెడితే మాత్రమే దొరుకుతున్నాయి. బ్యాంకులు, సహకార సంస్థలు కల్పి రైతుల అవసరాలలో 35శాతం మాత్రమే తీర్చగల్గుతున్నాయి; తతిమా 65శాతం అవసరాలను వారు ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల మీద ఆధారపడుతున్నారు.

మద్దతు ధర కాని; వ్యవసాయ పరిశోధనాలయాలు కాని మరొకటి కాని రైతులకు లేనిపోని సమస్యలు సృష్టిస్తున్నాయి. వీటిలో అధికభాగం ప్రభుత్వ విధానాల వల్ల ఏర్పడుతున్నవి కావడం దురదృష్టకరం. సమస్యలు తీర్చే నెపంతో ప్రభుత్వమే కొత్త సమస్యలు సృష్టిస్తున్నది. ఈ ధోరణి మారాలి.

ఇదీ జనార్దనరెడ్డి గారి ప్రసంగ పాఠం.

సణుగుడు

2వ పేజీ కొరవ

రాష్ట్రంలో విద్యా వ్యాపారాన్ని వ్యవస్థీకృతం చేసిన ఘనత నెల్లూరు కోచింగ్ సెంటర్లకు దక్కుతుంది. అందులో అధికభాగం కృషి - రత్నం, నారాయణ సంస్థలది. పిల్లలకు మెరుగైన విద్య అందించడానికి వారు చాలా కృషి చేశారు; అందుకు తగిన ప్రతిఫలంకూడా వ్యాపార రీత్యా పొందారు. ఒక్క చదువులలోనే కాదు, ఆరోగ్యవంతమైన వ్యాపార పోటీలోకూడా ఈ రెండు సంస్థలు రాష్ట్రానికే ఆదర్శంగా వుండినాయి ఇంతకాలం. ఇద్దరు చేసేది పోటీ వ్యాపారమైనా ఒకరి మీద ఒకరికి అభిమానంతో; స్నేహ పూర్వక సంబంధాలతో ఇన్నేళ్లుగా కలసి మెలసి గడిపారు. నారాయణను తన పాత విద్యార్థి అన్న అభిమానంతో చూడడం రత్నం గారికి అలవాటు; ఆయన్ను తన గురుతుల్యుడిగా గౌరవించడం నారాయణకు అలవాటు.

అన్నదమ్ముల కంటె మిన్నగా, ఆదర్శప్రాయంగా మెలిగిన వీరిద్దరి మధ్య ఎందువల్లనో అనవసరమైన పొరపొచ్చాలు తలెత్తుతున్నాయి. రెండు వారాల క్రితం నారాయణ కోచింగ్ సెంటర్ యాజమాన్యం ఒక కరపత్రం ప్రచురించింది; అందులో రత్నం కోచింగ్ కేంద్రాన్ని కించపరుస్తూ వ్యాఖ్యలు చేశారు. ఏవేవో లెక్కలు ఇస్తూ, దాని కంటె తమ సంస్థే గొప్పదని చెప్పుకున్నారు. కోకో కోలా, పెప్సీ కంపెనీల మధ్య ఇటువంటి పోటీ ప్రచారాలు జరుగుతుంటాయి. ఒకరిని మరొకరు హేళన చేసే అడ్వర్టయిజ్‌మెంట్లు, వీడియో చిత్రాలు వెలువరించడం వారికి అలవాటు. అమెరికన్లకు వున్న విషపు జబ్బు మనవారికి ; అందులోనూ విద్యా సంస్థలు నడిపే వారికి అంటుకోవడం దురదృష్టకరం. ఈ రెండు కోచింగ్ సెంటర్లు దేనికవే గొప్పవి; దేని ప్రత్యేకతలు దానికి వున్నాయి; ఆ సంగతి విద్యార్థులకు, తల్లిదండ్రులకు బాగా తెలుసు. నిజానికి ఈ రెండు సంస్థలు ఎటువంటి ప్రచారం కోరుకోవలసిన అవసరం ఎంత మాత్రం లేదిప్పుడు; ఆ స్థాయిని ఎప్పుడో దాటారు వారు. దినపత్రికలు బ్రతకడానికి తలా కోటి రూపాయలు ప్రకటనల కోసం ఖర్చు పెడుతున్నారే తప్ప, ఏ ప్రకటన, ప్రచారం లేకుండా కూడా తమ సంస్థలను విద్యార్థులతో నింపుకోగల్గిన ప్రతిష్ట వుంది వాటికి.

ఇంత ఎత్తుకు ఎదిగిన తర్వాత అంత నేలబారుకు దిగజారవలసిన అవసరం ఎందుకు ఏర్పడిందో అర్థం



పచ్చదనం - పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటుతున్న నెల్లూరు వేణుగోపాలస్వామి జూనియర్ కాలేజ్ విద్యార్థులతో ప్రిన్సిపాల్ అశోక్‌కుమార్‌రెడ్డి.

కావడంలేదు. నారాయణకు వ్యక్తిగతంగా తెలిసి ఈ కరపత్రం ప్రచురితమై వుంటుందని భావించలేము. యాజమాన్యంలోని వారెవ్వరో ఈ దుష్టాలోచన చేసి వుండాలి. వారిని అందుకు ప్రేరేపించిన కారణాలు ఏమిటో నాకు తెలియదు; కాని ఏ కారణం కోసమైనా వారు చేసింది తప్పు. విద్యాసంస్థలు పదిమందికి ఆదర్శప్రాయంగా వుంటేనే విలువ; గౌరవం. బ్రాందీ షాపులవలె, మాంసం అంగళ్లవలె వారు కూడా చవకబారు ప్రచారాలకు దిగితే వారి విలువే పడిపోతుంది. నారాయణ తన తప్పు సరిదిద్దుకుంటాడని ఆశిద్దాం. ఏదైనా వ్యాపార పర విభేదాలు తల ఎత్తితే నేరుగా మాట్లాడి సర్దుకోవచ్చుకదా? మాటలులేని శత్రువులేమి కాదుకదా వారు? నియమం తప్పితే నష్టం ఇద్దరికీ తప్పదన్న వాస్తవం గ్రహించాలి.

రత్నం గారు వ్యక్తిగా వున్నత సంస్కారి; వివాద రహితుడు.నారాయణ నోట్లో నాలుకేలేని మెతకమనిషి; అందరికీ మంచిగా వుండాలనుకొనే స్వభావి. వారి మధ్య ఎవరు పుండు రేపుతున్నారో తెలియదుకాని: ఈ తప్పుడు దారిలో నడవడం మాత్రం ఇద్దరికీ మంచిది కాదని నా సలహా.

ఎల్లసిరి

5వ పేజీ కొరవ

రుణం కట్టిస్తే ఇస్తానని ఖచ్చితంగా చెబుతున్నారు. మంగళవారం నాడు ఓ రైతు బ్యాంకు మేనేజర్‌ని కలసి తనకు పంట రుణం కల్పించాలని కోరగా మా గ్రామంలోని ట్రాక్టర్ ఎగవేత రుణం కట్టిస్తే నీకు రుణం మంజూరు చేస్తాన

నెల్లూరు ముచ్చట్లు

6వ పేజీ కొరవ

ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. జాతీయ క్రీడలను ఇతరులకు ఆదర్శంగా ఉండేటట్లు నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందన్నారు. నెల్లూరు జిల్లాలో పట్టణ, గ్రామీణ క్రీడాకారులలో నూతన ఉత్సాహాన్ని కల్గించేందుకు ఐదు రోజులపాటు క్రీడాజ్యోతిని జిల్లా అంతటా తిప్పడం జరుగుతుందన్నారు. వివిధ క్రీడాకారులు ఈ ర్యాలీలో పాల్గొంటారని, ఐదురోజులపాటు తిరిగే క్రీడాజ్యోతికి హార్థిక స్వాగతం పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ ఛేర్మన్ చెంచలబాబు, నెల్లూరుఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి, ఎస్పీ రాజేంద్ర నాథ్‌రెడ్డి, ఇన్‌ఛార్జ్‌డిఎస్‌డిఓ వెంకటేశ్వర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

....కృతజ్ఞతలు

మా కుమారుడు

రాజశేఖరరెడ్డి - శ్వేతప్రియల

(రావులి కేతిరెడ్డి కిశోర్‌కుమార్‌రెడ్డి గారి కుమార్తె)

వివాహ సందర్భంగా మాకు తోడునీడగా నిలచి అన్ని విధాలా సహకరించిన సిపిఆర్ కళ్యాణ మండపం అధినేత

శ్రీ వెరుకువల్లి పిచ్చిరెడ్డి గారికి

మా హృదయపూర్వక కృతజ్ఞతలు

కలమకూరు సుధాశేఖరరెడ్డి - విజయలక్ష్మి

కేతిరెడ్డి కిషోర్‌కుమార్‌రెడ్డి - యూథికాప్రియ

ద్వితీయ వార్షికోత్సవం

10.12.2002 మంగళవారం నాడు ద్వితీయ వార్షికోత్సవం జరుపుకొంటున్న శుభ సందర్భంలో మా పట్ల ఆదరణ, అభిమానం చూపించిన ప్రతి ఒక్కరికి

మా హృదయపూర్వక కృతజ్ఞతలు

సౌకర్యాలు : • సెమీ ఆటో అనలైజర్, ECG • హ్యాండ్ డాప్లర్ (రక్తప్రసరణకు సంబంధించిన) • రెటీనా పరీక్షలు

రిటైర్డ్ ఉద్యోగులకు 25% రక్తపరీక్షలపై రాయితీ కలదు



డా॥ B.V.S. రవిశంకర్,
M.B.B.S., D.Diab (Croatia),
షుగర్ వ్యాధి నిపుణులు
రవి డయాబిటిస్ లినర్చ్ సెంటర్
16/982, రాఘవ సినీకాంప్లెక్స్ ప్రక్కన
పొగతోట, నెల్లూరు 1
ఫోన్: 2306879(క్లి), 2324329(ఇ)

గర్భిణులకు ఇన్సులిన్ ఓ.కె

ఎం. వెంకటరమణయ్య గూడూరు

* నాకు మగర్ వచ్చి ఎనిమిదేళ్ళయ్యింది. ఇప్పటి వరకు నాకు ఏమైనా దెబ్బలు తగిలినా వెంటనే మానిపో తున్నాయి. మగర్ వేపం ట్లకు తొందరగా గాయాలు మాన వంటారు కదా?

మగర్ వ్యాధి గ్రస్తులందరికీ గాయాలైతే తొందరగా మానవనేది ఒక తప్పుడు అపోహ. మగర్ వ్యాధి వచ్చి



డా॥ బి.వి.ఎస్.రవిశంకర్
M.B.B.S. D Diab(Croatia)
మగర్ వ్యాధి నిపుణులు
రవి డయాబెటిస్ రిసెర్చ్ సెంటర్
పాగతోట, నెల్లూరు

పదేళ్ళయినా మన శరీరంలో రోగ నిరోధక వ్యవస్థ బాగానే పనిచేస్తుంటుంది. వయస్సు పెరిగేకొద్ది రోగ నిరోధక శక్తి తగ్గిపోతుంది. సహజంగా వయసు పైబడిన వారికి గాయాలు తొందరగామానవు. నూటికి 10మంది వరకు మగర్ వచ్చిన 2-3సంవత్సరాల తర్వాత గాని బయట పడనప్పుడు, గాయాలు మాన కుండా వుంటాయి. శరీరతత్వం దీనికి కారణ మనవచ్చు. మగర్ శాతం ఎక్కువగా వుంటే గాయాలైతే మానేందుకు కొంత సైం పడుతుంది. కాళ్లలో రక్తప్రస రణ తగ్గినప్పుడు మగర్ వ్యాధి మూలంగా గాయాలకు రక్తప్రసరణ జరగక, తగు రీతిలో ప్రాణవాయువు సరఫరా కాక గ్యాంగ్రీనుగా మారిపోతుంటాయి. దీర్ఘకాలి కంగా మగర్ వ్యాధితో బాధ పడుతున్న వారు పొగత్రాగే వారిలో తరచుగా ఈ ఇబ్బందులు వస్తుంటాయి. మగర్ వ్యాధి వుంటే గాయాలు తగల కుండా జాగ్రత్త పడటం మంచిది. ఒకవేళ గాయం తగిలినా తగలకపోయినా ఆరు నెలలకొక సారి ఎటిఎస్ ఇంజక్షన్ వేయించు కోవటం మంచిది.

ఎస్. సువర్ణల నెల్లూరు

* నా వయస్సు 24 సంవత్సరాలు. తరు నెలల గర్భవతిని. నాలవ నెలలో లేడీడాక్టర్ పరీక్ష చేస్తున్న ప్పుడు మగర్ బయటపడింది. ఇప్పుడు ఇన్సులిన్ వేసుకొంటు న్నాను ఇది అవసరమా? మాత్రలు వేసుకుంటే సరిపోతుందా?

మీ కొచ్చిన మగర్ వ్యాధిని Diabetes in Pregnancy అని చెప్పాలి. ఇదిఅధిక వత్తిడుల మూలంగా వస్తుంది. గర్భం దాల్చడం కూడా ఒక ఒత్తిడే. మీకు మగర్ వ్యాధి ముందుగానే బయటపడడం ఒకందుకు మంచిదేనాలి. గర్భందాల్చిన వాళ్లు మాత్రలకన్నా ఇన్సులిన్ వాడడమే మంచిది. ఇన్సులిన్ వల్ల చెడు ఫలితాలు లేవని పరీక్షలలో తేలింది. ప్రసవమయ్యాక ఆరు నెలల్లో మీకు మగర్.రక్తంలో కనిపించకుండా పోతుంది. మళ్లీ గర్భం దాల్చినప్పుడు రావచ్చు. 35-40 సంవత్సరాల మధ్య మళ్లీ కనపడవచ్చు. 30ఏళ్లు వచ్చాక క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ ఆహారాన్ని ఒక పద్ధతిలో తీసుకొంటే ఈ వ్యాధి దరిచేరదు.

బేబానిక్ పళ్లే బెస్ట్

సి. పాపనయ్య ఎమ్.పేట

* నోట్లోని పళ్లన్నీ కదులుతున్నాయి. ఇప్పటికే చాలా పళ్లు పీకించి వేశాను. మిగిలిన పళ్లు కూడా పీకించి కట్టుడు పళ్లు పెట్టించు కోవాలనుకొంటున్నాను. పళ్లు పీకి నిన వెంటనే కట్టుడుపళ్లు పెట్టే స్తారా?

నోట్లో ఏదైనా పన్ను పీకిన రెండు నెలల తర్వాతగాని గాయం పూర్తిగా మానిపోయి కొత్తఎముక ఏర్పడదు. ఈ రెండునెలల వ్యవధి తర్వాత కట్టుడు పళ్లు ఏర్పాటు చేస్తే చాలాకాలంగా మన్నికగా వుంటాయి. పళ్లు పీకేసిన రోజే `Immediate Denturen' అనే కృత్రిమ దంతాలు ఏర్పాటు చేయడం వల్ల పళ్లు లేవనే బాధ నుంచి ఉపశమనం కల్గుతుంది.

వి.చెన్నయ్య నెల్లూరు

* నేను కట్టుడు పళ్లు పెట్టుకొని చాలా రోజులయ్యింది. గట్టి పదార్థాలు



డా॥ డి.నారాయణరెడ్డి M.D.S. (Osm)
డెంటల్ ప్రోస్థటిక్ & ఇంప్లాంట్ స్పెషలిస్టు
డిఎన్ఆర్ అడ్వాన్స్‌డ్ డెంటల్ హాస్పిటల్,
పాగతోట, నెల్లూరు

కొరికినప్పుడు విరిగి పోతున్నాయి. దీనికి తోడు నోట్లో దుర్వాసన కూడా వుంటుంది? ఏం చేయాలి?

కట్టుడు పళ్లను సాధారణంగా `Acrycic' ప్లాస్టిక్‌తో తయారు చేస్తారు. ఇవి కిందపడినా, బలంగా నమిలినా విరిగిపోతాయి. వీటిని అధిగమించేందుకు ఇటీవల Cast cobolt క్రైటానియంతో కృత్రిమ పళ్లు తయారు చేస్తున్నారు. ఈ రకం కట్టుడు పళ్ల వల్ల నోట్లో వాసన కూడా వుండదు.

ఎం.రామ్మోహన్‌రావు గూడూరు

* నాకు 50ఏళ్లు. నా పళ్లన్నీ తీయించి వేశాను. రోజు తీసే కట్టుడుపళ్లు కాకుండా శాశ్వతంగా వుండే పళ్లు అమర్చవచ్చా?

మీకు తొందరగానే పళ్లన్నీ ఊడి పోయాయి. రోజు పెట్టుకొనే పళ్ల ద్వారా గట్టి పదార్థాలు కొరకలేని పరిస్థితి అప్పు డప్పుడు కలుగుతుంది. ఇంప్లాంటేషన్ ద్వారా దవడలకు క్రైటానియం స్థూల ద్వారా దంతాలు శాశ్వతంగా బిగించ వచ్చు.

సూపర్ స్పెషలిస్ట్‌లతో ఆరోగ్య సలహాలు
పాఠకుల ఆరోగ్యవరమైన సందేహా లకు సంబంధిత సూపర్ స్పెషాలిటీ డాక్టర్ల చేత సమాచారం అందిం చడం కోసమే ఈ శీర్షిక, మీ సందేహాలు, ప్రశ్నలు
ఆరోగ్య దీపిక,
జీవనైతు
వెంకటరమణ విలాస్ మిద్దెపైన,
పాగతోట, నెల్లూరు - 524 001
ఫోన్: 2327354
చిరునామాకు పంపండి

మేనరికంలో జాగ్రత్తలు

పి.హసీనా ఆత్మకూరు

* నా వయస్సు22 సంవత్సరాలు. పెళ్లయ్యి నాలుగేళ్లయ్యింది. పిల్లలు లేరు. డాక్టర్ దగ్గరకు వెళ్తే మావారికి కణాలు తక్కువన్నారు. ఇక మాకు పిల్లలు పుట్టే అవకాశం లేదా?

మీ వారికి వీర్యంలోని కణాల స్థితిని తెలుసుకోవడానికి ఔస్టిర్యాలర్ బయాప్సీ చేయించాలి. ఈ పరీక్ష వల్ల కణాల ఉత్పత్తి అసలు లేదా? వుండి బయటకు రావడానికి ఏమైనా సమస్య లున్నాయా అన్నది తెలుస్తుంది. ఉత్పత్తి వుండి బయటకు రాకపోతే ఆపరేషన్ ద్వారా సరిచేస్తే, పిల్లలు పుట్టే అవకాశ ముంది. భర్త వీర్యంలో ఒకటి, రెండు సజీవకణాలు దొరికినా ఔస్ట్యూబ్ బేబి ప్రక్రియలో పిల్లలు పుట్టించవచ్చు. అసలు కణాలు పూర్తిగా లేకుంటే, మీ ఆయన అనుమతితో దాత వీర్యాన్ని అండ కోశంలో ప్రవేశపెట్టి గర్భం వచ్చే ఏర్పాటు చేయవలసిందే.

కె.సునంద బుచ్చిరెడ్డిపాళెం

* నా వయస్సు 25 సంవత్సరాలు. పెళ్లయి సంవత్సరమయ్యింది. మేనరికపు వివాహం. ఇప్పటికి రెండు సార్లు రెండవనెలలో, మరో సారి మూడవ నెలలో అబార్షన్ అయ్యింది. దీనివల్ల మాకు పిల్లలు పుట్టరేమో నన్న భయం పట్టుకొంది. ఏం చేయాలి?

మేనరికపు వివాహం కాబట్టి ఒక సారి భార్యా, భర్తలిద్దరూ రక్తపరీక్ష ద్వారా కిరికిర్ కొప్పలింగ్, కారియో టైపింగ్ పరిస్థితి తెలుసుకోవాలి. అవి సరిగ్గా వుంటే వెలపరి ఆగింది మొదలు డాక్టర్ సలహాలు పాటించి, ప్రయత్నం చేస్తే పిల్లలు తప్పకుండా పుడతారు.

ఎం. మంజుల నెల్లూరు

* మా అమ్మాయి గర్భందాల్చి తొమ్మి దినెలలు నిండి వారం రోజుల య్యింది. ఇంకా నొప్పులు రాలేదు.



డా॥ పి. తనూజ
MBBS DGO FAGE
గర్భకోశ వ్యాధుల నిపుణులు
సాయికృప బిల్డింగ్స్, శంకర అగ్రహారం
విజయమహల్‌గేటు వద్ద, నెల్లూరు

నొప్పులు లేకుండా హాస్పిటల్‌కు వెళ్తే ఆపరేషన్ చేస్తారని భయం. తీసుకెళ్లకపోతే ఏం జరుగుతుం దోనన్న ఆదుర్దా. సలహా చెప్పండి.

ప్రతి కాన్పు ఒకేరకంగా వుండదు. కడుపులో బిడ్డ పరిస్థితి బట్టి డాక్టర్లు కాన్పు చేస్తారు. 90శాతం కేసుల్లో మామూలుగానే కాన్పు వస్తుంది. నొప్పులు రాలేదని హాస్పిటల్‌కు వెళ్లకుండా వుండడం తప్పు. మీరు చెప్పిన కాలం తర్వాత కాన్పు రాకుండా వుండేందుకు దారితీసిన పరిస్థితులు గర్భవతిని డాక్టర్ పరీక్ష చేస్తేగాని బయటపడవు.

కానుగ, రావి మంచివి కావు

* ఇరుగు పొరుగు చెట్లు మన ఇంటిని తాకవచ్చా?

బి. శ్రీమన్నారాయణ నెల్లూరు

ఈ సమస్య చాలా మందిని వేధిస్తున్నది. అయితే ఖాళీస్థలం తూర్పు, ఉత్త రాల్లో వుండడం వల్ల చాలా మంది మొక్కలు అక్కడే వేస్తున్నారు. కానుగ, రావి వంటి వృక్షాలేవీ ఇళ్లల్లో పెంచ కూడదు.

* మా కడపజిల్లా ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయం ఎదుగూ బొదుగూ లేకపోవ డానికి కారణం ఏమిటి?

పైడా తులసమ్మ కడప

గృహవాస్తు

ఆచార్య సుబ్రహ్మణ్యమహర్షి
ఫోన్: 338159

కోదండరామస్వామి ఆలయం ఆగమ వాస్తుశాస్త్రాల రీత్యా కొన్ని లోపాల మయం. ఆలయానికి నైరుతి పల్లం, ఆపై చెరువు వుంది. ఇది తీవ్రమైన లోపం.

* మాది దక్షిణం, తూర్పు లోయున్న స్థలం. గేట్లు ఎట్లా రావాలి?

కె.వి. లక్ష్మీతులసి కోవూరు

మీ స్థలం ఆగ్నేయం వాకు అవు తుంది. తూర్పు స్థలాన్ని `రాజవీధి' చేసు కొని తూర్పు ఈశాన్యం, ఆగ్నేయాల్లో రెండుగేట్లు అమర్చుకోవాలి.

* మాది పశ్చిమ గృహం- ఆయన జన్మ నక్షత్రం అశ్వని- మత్స్య యంత్రం ప్రతిష్ఠించాం?

ఎన్.వెంకటరమణమ్మ శనగలూరు

గృహం ప్లాను - జన్మనక్షత్రం ప్రకారం మీరు `శక్తి' యంత్ర ప్రతిష్ఠ చేసుకోవాలి - మత్స్యం రాదు.

* గృహానికి `సింహద్వారం' పై మీరు చెప్పినట్లు `నీలం' నవర త్నాన్ని వెండిలో పొది గించి అమర్చాం!

ఎన్. వెంకురెడ్డి హైదరాబాద్

`శనిస్థానం' వల్ల ఇలా `నీలం' మీకు చాలా మంచిది. మీ ఆరోగ్యం కుదుటపడడం కేవలం భగవత్కృప.

* మెట్లకింద గదుల్ని మీరు సమ్మతిస్తారా?

తనూజలక్ష్మి కవటం బెంగుళూరు

ఇంటి మిద్దెపైకి `ఆరోహణ' మెట్లకింద ఎలాంటి గదుల్ని వాస్తు శాస్త్రం అంగీకరించదు.

* మాయింటి పెరట్లో కరివేపాకు చెట్టున్నది. కష్టాలంటున్నారే జనం?!


కేతిరెడ్డి ప్రతి నాయుడుపేట

వాస్తుశాస్త్రాల్లో మునగ, కరివే పాకు, నిమ్మ, బొప్పాయి, దానిమ్మ మొక్కలకు ఆకేపనాలేదు. అడవి వృక్ష లను మాత్రం ఒప్పుకోరు.

గ్యాస్‌కు ఎన్నెన్నో కారణాలు

కె. కోదేశ్వరరావు నెల్లూరు

* నా వయస్సు 45ఏళ్లు. రెండు నెలల నుంచి తరచూ పైకడుపులో నొప్పి వస్తుంది. ఎసిడిటి అని Omepra zole మాత్ర వాడాను. ఓ వారం నొప్పి తగ్గింది. కాని ఇప్పుడు మొదల య్యింది? ఏం చేయాలో చెప్పండి?



డా॥ టి.శ్యామ్ సుందర్
M.S ATLS ALS (UK)
ఎండోస్కోపిస్ట్ & లాప్రోస్కోపిక్ సర్జన్
స్నేహ సర్జికల్ క్లినిక్
పాగతోట, నెల్లూరు

కడుపులోని పలు సమస్యల వల్ల నొప్పి వస్తుంది. అన్నింటికీ ఎసిడిటి అని వైద్యం చేయడం తప్పు. సమస్యను తెలుసుకోను గాస్ట్రోస్కోపి ఎంతగానో ఉపకరిస్తుంది. గాస్ట్రోస్కోపితో గ్యాస్ ట్రైటిస్, అల్సర్లు, యూరిషన్, పుల్లటి తేపులు ఎందుకొస్తాయో తెలుసుకోవచ్చు. అల్సర్ సమస్య అయితే దీనికి కారణ మయ్యే ఎలిగోబాక్టర్ బాక్టీరియాను నిర్మూ లించాలి. దీనికి రెండు వారాల మం దులు వాడితే సరిపోతుంది. కడుపులో క్యాన్సర్‌కు కూడా దరిదాపులు ఇవి లక్షణాలు కన్పిస్తాయి. కాబట్టి ఏ రకమైన వ్యాధో తెలుసుకొని అవసరాన్ని బట్టి ఆపరేషన్ చేస్తే మంచి ఫలితాలుం టాయి.

షేక్ రంజానీ నాయుడుపేట

* నా వయస్సు 50ఏళ్లు. తరచూ కడుపునొప్పి వస్తుండడంతో డాక్ట రును కలిశాను. స్కానింగ్ చేయించి పిత్తాశయంలో రాళ్లున్నాయని చెప్పారు. దీనికి చికిత్స ఏమిటి?

పిత్తాశయంలో రాళ్లు ఏర్పడి వచ్చే నొప్పిని క్రానిక్ కొలిస్టిసెస్ అంటారు. క్రానిక్ కొలిస్టిసెస్ అంటే బయలు సంచిలో రాళ్లు ఏర్పడడంవల్ల వచ్చే వ్యాధి. రాళ్లు తొలగించాలంటే బయలు సంచినికూడా తొలగించాల్సిందే. ఈ ఆపరేషన్ రెండు విధాలుగా చేస్తారు. అత్యాధునిక పరికరాలతో చేసేది లాప్రో స్కోపిక్ సర్జరీ. ఈ సర్జరీ చేయించు కొంటే మూడు రోజుల తర్వాత మామూలు పనులన్నీ యథావిధిగా చేసుకోవచ్చు. ఆపరేషన్ తర్వాత వుండే నొప్పి, కడుపు మీద కోతలు, కుట్లు అసలు కన్పించవు. రెండో రకమైన ఆపరేషన్ పెద్ద కడుపు కోత. ఆపరేషన్ చేయకుండా వదిలేస్తే నొప్పి, జ్వరం ఎక్కువయ్యి బయలు పంచి పగిలి పోతుంది. మల ద్వారానికి రాళ్లు అడ్డు పడి పనిరికలు వచ్చే ప్రమా దం కూడా వుంది.

జీవితం నిస్సారం

తెలుగుచిత్రాలు బంగారుబుల్లోడు, ఆకాశవీధిలో హీరోయిన్ రవీనా టాండన్, బాలీవుడ్‌లో హీరోయిన్‌గా పుష్కర కాలం నుంచి కొనసాగుతూంది. ఇంకా అడపా, దడపా హిందీ చిత్రాల్లో కనిపిస్తున్న రవీనాను హీరోయిన్‌గా అన్ని సాధించి నట్లేనా అని అడిగాను. దీనికామె సమా

రవీనా నిర్వేదం

ధానం చెబుతూ సినిమా జీవితంలో నేను కలసిన ఎంతోమంది గొప్పవాళ్ల ద్వారా ఎంతో నేర్చుకొన్నాను. అయితే నేను సాధించిన ఘనకార్యాలేవీ లేవు. జీవితంలో చాలా కోల్పోయాను. ఈ అనుభవాల వల్ల మొండిదానినయ్యాను. ఒక దశలో పెళ్లిచేసుకొని సెటిలై పోదామని సలహాకోసం దర్శకుడు రాజ్‌కుమార్ సంతోషి దగ్గరకు వెళ్లాను. ఆయన ఆవేశంలో తీసుకొనే ఏ నిర్ణయమూ సరికాదని సలహా యిచ్చారు. ఐశ్వర్యరాయ్, ప్రీతి జింటా వంటి హీరోయిన్లు వచ్చినా నాకు, టాబు, మనీషా కొయిరాలలకు మంచి అవకాశాలే వస్తున్నాయి. ఎన్నాళ్ల వయసు దాయగలను.మీరు కుర్రదానిలా వున్నారని పొగడ్తగాకోసం కొందరంటుంటారు. కాని నిజం మరచి పోయేంత తెలివి తక్కువదాన్ని తాను కానని రవీనా తేల్చి చెప్పేసింది.

హాలివుడ్‌కు బాలీవుడ్ సుందరి

విశ్వసుందరి ఐశ్వర్యరాయ్ బాలీవుడ్ నుంచి హాలివుడ్‌లో అడుగు పెట్టబోతూందనే వార్త ముంబాయిలో చర్చనీయాంశమయ్యింది. ఇటీవల ఆమె అమెరికా వెళ్లి ప్రఖ్యాతనటుడు రాబర్ట్ డినీరో, ఫ్రెండ్స్ సీరియల్ ఫేం దర్శకుడు జూలియా డేమర్‌లతో ఈ విషయమై చర్చించి వచ్చిందంటున్నారు. 'నాటింగ్ హిల్' సినిమాలో జూలియా రాబర్ట్స్ పోషించిన పాత్రలాంటివి చేయాలన్నది ఐశ్వర్య అభిమతం. ఆమె కోరిక నెరవేరాలని మనమూ కోరుకొందాం.



'నాగ'లో సదా, ఎన్టీఆర్

పెళ్లయినా నటిగా ఉంటా

కరిష్మాకపూర్, అభిషేక్ బచ్చన్‌లకు ఈ మధ్య నిశ్చితార్థం జరిగింది. వచ్చేయేడు ప్రథమార్థంలో పెళ్లి. ఇప్పటికీ కరిష్మా డిమాండ్‌వున్న హీరోయిన్. పెళ్లయ్యాక నటిస్తారా అని అడిగితే మంచి పాత్రలు వస్తే చేయడానికి తనకభ్యంతరం లేదంది. మరి అభిషేక్ అంటే? ఆయనకూ వుండదంది. పిజా, జుబేదా లాంటి చిత్రాల్లో కీలక పాత్రలు పోషించాను చూడండి.... అలాంటివైతేనే చేస్తానంది. 11ఏళ్లు హీరోయిన్‌గా కొనసాగాను. కెరీర్‌లో బ్రేక్‌లేదు. చాలామంది హీరోయిన్లు గ్యాప్ వచ్చేస్తుందేమోనని వచ్చిన చిత్రానల్లా ఒప్పేసుకొంటారు. నాకు మాత్రం ఆ స్థితి రాలేదు. రోజుకు నాలుగు షిఫ్టుల చొప్పున కుక్కలా పని చేశాను. పెళ్లి తర్వాత బాగా రిలాక్స్ కావాలి. మా ఆయన మంచి శ్రీమతి దొరికిందని సంతోషించాలి. అత్తమామలు, ఆడపడుచుల అభిమానం పొందాలని తన మనోగతాన్ని వివరించింది.

సమాజం మారిపోయింది

ఇడియట్ చిత్రంలో హీరోయిన్

కరిష్మా

రక్షిత ఆ చిత్రంలో ఎక్కువగా దేహప్రదర్శన చేసి యువప్రేక్షకులను ఆకట్టుకొందన్న విమర్శరేగింది. ఈ విషయాన్నే ఎస్వీ కృష్ణారెడ్డి దర్శకత్వంలో సిరి మీడియా బ్యానర్ తీస్తున్న కొత్తసినిమా షూటింగ్ గ్యాప్‌లో అమెనడిగాను. దీనికి సమాధానం చెబుతూ నేనా సినిమాలో మరీ ఇబ్బందికరంగా కనిపించ లేదను కొంటున్నాను. చూడచక్కగా వుండడమే నాకిష్టం. మీరు గమనిస్తున్నారో లేదో ఇవాళ కాలేజీలకు వెళ్లే అమ్మాయిలు ఘోరంగా దుస్తులేసుకొంటున్నారు. అదే గెటప్పులో మేము స్క్రీన్ మీద కనిపిస్తే అందరూ అభ్యంతరం చెబుతారు. నేటి అమ్మాయిల్లాగే నేను బోల్డ్‌గా వుంటాను. నేను కావాలని ఎక్స్‌పోజింగ్ చేసిందేమీ లేదు. అవసరమైన మేరకు గ్లామర్‌గా కనిపించడం తప్పుకాదన్నది తన అభిమతమంది. తెలుగు, కన్నడ చిత్రాలకు ఫస్ట్ ఛాయిస్ అని.అవకాశం వస్తే హిందీ చిత్రాల్లో కూడా నటిస్తానంది.

బిలియనియర్ రెహ్మాన్

మంచి సంగీత దర్శకునిగా కానుండానే డబ్బు సంపాదనలోనూ ఎఆర్ రెహ్మాన్ సరికొత్త రికార్డులు సృష్టిస్తున్నాడు. ఆసియాకు చెందిన అత్యధిక సంపాదనాపరుల్లో మొదటి

హైదరాబాదు సినిమా వార్తలు

పదిమందిలో ఒకడిగా రెహ్మాన్ నిల్చాడు. బ్రిటన్‌నుండి వెలువడే సండేటైమ్స్ పత్రిక రెహ్మాన్‌ను ఈ జాబితాలో చేర్చింది. గత ఏడాది రెహ్మాన్ ఆదాయం రెండు మిలియన్ పౌండ్లట. 36ఏళ్ల రెహ్మాన్, బాంబేడ్రీమ్స్‌కు సంగీతం వహించినప్పటి నుంచి లండన్‌కు నివాసం మార్చాడు. అంతర్జాతీయ సంగీత ప్రపంచ దృష్టిని పిన్నవయస్సులోనే ఆకర్షించిన తొలి దక్షిణాదివాసి రెహ్మాన్ అని చెప్పొచ్చు.

మనీషా కసరత్తు

ధీరోదత్త నాయకురాలు ఇందిరా గాంధీ పాత్ర పోషించే అవకాశం నేపాలీ సుందరి మనీషా కోయిరాలకు వచ్చిన సంగతి పాఠకులకు విదితమే. 2003 జనవరిలో షూటింగ్ ప్రారంభమయ్యే ఈ చిత్రం సంవత్సరాంతానికి విడుదలవుతుంది. ఇందిరాగాంధీ రూపానికి తగ్గట్లుగా కనిపించేందుకు మనీషా ఇప్పటినుంచే కసరత్తు మొదలెట్టింది. బరువు తగ్గించుకొనేందుకు విదేశాలకు బయలుదేరి వెళ్లింది. మహారాష్ట్రకు

తొరవ 11వ పేజీలో

"శ్రీమతి"గా అన్నీ శుభాలే

సీను చిత్రంలో హీరోయిన్ ట్వింకిల్ ఖన్నా బాలీవుడ్ హీరో అక్షయ్ కుమార్‌ను పెళ్లిచేసుకొని ఓ బిడ్డకు తల్లయిన సంగతి తెలిసిందే. ఈ మధ్య తన స్వంత బిజినెస్ వ్యవహారమై హైదరాబాద్ వచ్చిన ట్వింకిల్ పెళ్లయ్యాక తాను జీవితంలో కోరుకున్నవన్నీ నెరవేరుతున్నాయంది. ఇకనుంచి గతంలో షబానా ఆజ్మీ, స్మితాపాటిల్ వంటి తారల్లా సమాంతర చిత్రాల్లో డీ గ్లామరైజ్డ్

ట్వింకిల్

పాత్రలు పోషిస్తానంది. తనను పెళ్లాడిన తర్వాత అక్షయ్‌కుమార్ నటించిన చిత్రాలన్నీ సక్సెస్ అవుతున్నాయని, అతి తక్కువ కాలంలోనే అక్షయ్ యోగాలో అద్భుత శిక్షణ పొందారని, ఇంకా లోతుల అధ్యయనానికి చైనా, జపాన్ దేశాల్లోని ఆధ్యాత్మిక గురువులు, నింజా ప్రవీణులను కలుసుకొంటున్నారని చెప్పింది. తన కుటుంబం తయారు చేస్తున్న ప్రత్యేక కొవ్వొత్తులకు అరబ్‌లో మంచి గిరాకీ వుందంది. తన తండ్రి రాజేష్ ఖన్నాకు మళ్లీ రాజకీయాల్లో మహా రాజయోగం పట్టబోతుందని ట్వింకిల్ ఆనందంగా చెప్పింది.

పదిమందిని బతికించ గలగాలి

ప్రేమంటే ఇదేరా, రాజకుమారుడు చిత్రాల హీరోయిన్, సొట్టబుగ్గల సుందరి ప్రీతి జింటాకు కాస్త ఆవేశం జాస్తి. ప్రతివిషయాన్ని సమగ్ర అవగాహనతో మాట్లాడుతుంది. ఎదిగేవరకే మనగూర్చి ఆలోచించాలని, ఎదిగాక పదిమంది గూర్చి ఆలోచించాలంటుంది. మహిళల్లో ఆత్మస్థయిర్యం, ఆత్మగౌరవం, నిజాయితీ వుండాలి. సృజనాత్మకతతో ప్రతి అంశాన్ని ఆలోచించి పని పూర్తి చేయాలి. అనుకున్నపని జరిగేదాక నిద్ర పోకుండా కృషి చేస్తే ఏ పనైనా సాధించవచ్చునంటుంది. సినిమాల్లో రాక పోయుంటే తప్పకుండా సైకాలజిస్టు నయ్యుండే దాన్నంటుంది.

"2"మచ్ నాట్ బ్యాడ్

కామెడీ ధ్యేయంగా పెట్టుకొని "2మచ్" చిత్రం నిర్మించబడింది. కామెడీ కోసం కొన్ని సన్నివేశాలు అసహజంగా వున్నా ప్రేక్షకులు వాటిని సహించక తప్పదు. సన్నివేశాల్లో అసహజత్వమే కాదు.అక్కడక్కడా మాటల్లో ద్వంద్వార్థాలు చోటుచేసుకున్నాయి. హాస్యనటులు బ్రహ్మానందం, ఆలీ, ఎంఎస్ నారాయణ, సుబ్బరాయశర్మలను నియమించుకున్నారే కాని వారిని కామెడీకి సక్రమంగా వినియోగించుకోలేక పోయారు. విలన్ పాత్రల్లో కనిపించే రామిరెడ్డి, చలపతిరావులను కామెడీ విలన్లుగా మార్చబడ్డారు. పూర్తి కామెడీతో చిత్రాన్ని పట్టుకు రావాలని ఇన్ని తంటాలు పడ్డా ప్రయత్నం ఫలించ లేదు. చిత్రమంతా కామెడీ నింపేందుకు చేసిన చిల్లర, మల్లరప్రయత్నాలను పక్కనపెడితే ఈ చిత్రంలో లెక్కలోకి తీసుకోవలసిన లోపాలు రెండుమూడున్నాయి. వీరు.కె అనే పేరుగల ఆయన ఈ చిత్రానికి సర్వమూ తానేగా వ్యవహరించాడు. కథ, స్క్రీన్‌ప్లే, సంగీతం, దర్శకత్వం, నిర్మాత అన్నిబాధ్యతలు ఆయనే మోశాడు. కథను కామెడీకి అనువుగా కుదర్చలేక పోయాడు. స్క్రీన్‌ప్లే నీరసంగా వుండి కథకు బలం చేకూర్చలేక పోయింది. సంగీతంలో పాత స్వరాలు ఎక్కువగా వినిపించాయి. కాని ఆయన దర్శకత్వంలో కొంత మెరుగు కనిపించింది. టేకింగ్ మెచ్చుకోతగిందిగా వుంది.

దివాకర్ మాటలు కూడా చెప్పుకోతగ్గ విషయం. మాటల్లో కొన్నిచోట్ల ద్వంద్వార్థాలు, బూతుల నీడలూ, జాడలు

చిత్రసమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

దొర్లినా మొత్తంమీద చిత్రానికి అండగా నిలిచాయి. ద్వంద్వార్థాలు కొంత బాధ పెట్టినా తనదైన సామర్థ్యంతో చమత్కారాలతో కొన్ని నీతులు బోధించాడు రచయిత.

అందాన్ని చూడగానే వయసు ఆరాటపడుతుంది. వలపు పిలుపుకోసం అర్రులు చాస్తుంది. అలాంటి పరిస్థితే ఏర్పడింది బుల్లెబ్బాయికి(బాలాకుమార్). అతను తన క్లాస్‌మేట్ సీత (చిత్ర) మీద మనసు నిలుపుకుంటాడు. ఆమెను మనసారా ప్రేమిస్తాడు. ధైర్యంచేసి తన ప్రేమ విషయం ఆ అమ్మాయికి చెప్తాడు. అతన్ని ప్రేమించేందుకు ఆ అమ్మాయి ఒప్పుకోదు. అతని ప్రేమ ప్రతిపాదనను తిరస్కరించటంతో అతను మనశ్శాంతిని కోల్పోతాడు. కాలేజీలో క్యాంటీన్ నడుపుతున్న అతని స్నేహితుడు కొండబాబు (ఆలీ) అతని ఆందోళనను సరిచేసేందుకు ఒక ఉపాయం చెప్తాడు. చాలా సినిమాల్లో ప్రేమించిన అమ్మాయిని పొం

తొరవ 11వ పేజీలో

లేపాక్షి హస్తకళలు, చేనేతలు
ప్రదర్శన మరియు అమ్మకములు
(అం.ప్ర. హస్తకళలు అభివృద్ధి సంస్థ, హైదరాబాదు)
తేది: 2.12.2002 నుండి 15.12.2002 తేది వరకు (ఆదివారం కూడా ప్రదర్శన కలదు)
సమయం : ఉదయం 10 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ● స్థలం : ఇందిరాభవన్, నెల్లూరు
హస్తకళలు : కొండపల్లి, ఏటికొప్పాక, కొయ్యబొమ్మలు, బ్లాక్‌మెటల్, ముత్యములు మరియు ఇత్తడి వస్తువులు. ● లెదర్ వస్తువులు, లేసుతో చేసిన వస్తువులు. ● నిర్మల్ పెయింటింగ్స్, స్ఫటిక, రుద్రాక్షమాలలు, అగరబత్తిలు ఇంకా అనేక రకములు ఈ ప్రదర్శనలో కలవు.
చేనేత చీరలు మరియు దుప్పట్లు : పోచంపల్లి సిల్క్, గద్వాల్ జరీ చీరలు, నారాయణపేట, గుంటూరు, చీరాల, చెందేరి, కాటన్‌ప్రింటెడ్ చీరలు ● పోచంపల్లి, కలంకారి, జైపూరు చేనేత దుప్పట్లు, కర్టన్లు, ఖాదీ వస్త్రములు మొదలగునవి. ● ఈ ప్రదర్శనలోని వస్తువులు ఉత్పత్తిదారులచేనేరుగా అమ్మబడును.
శ్రీ బి.జయరాజ్, I.R.T.S., వి.సి. మేనేజింగ్ డైరక్టర్, ఆంధ్రప్రదేశ్ హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్
10% నుండి 20% డిస్కౌంట్ కలదు

తేది 7.12.2002 నుంచి 13.12.2002 వరకు వృషభంలో రాహువు; మిథునంలో వక్ర కేతు; కర్కాటకంలో గురువు; తులలో శుక్ర, కుజులు; వృశ్చికంలో రవి, బుధ, కేతువులు; ధనుర్మకర, కుంభ, మీనాలలో చంద్రుడు.

వారఫలాలు

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1పాదం)

ఆర్థికస్థితి బాగుంటుంది. ఖర్చులు ముబ్బడిగా పెరుగుతాయి. వ్యవహారాలు వాయిదాపడతాయి. ఆరోగ్యం సరిగా ఉండదు. శుభకార్యాలలో పాల్గొంటారు. రాజకీయంగా సంకట పరిస్థితులుంటాయి. షేర్లు, స్థిరాస్తులపైన ఆదాయం బాగుంటుంది. విద్యాప్రగతి బాగుంటుంది. కుటుంబ సభ్యులతో విరోధాలు రావచ్చు. ఉద్యోగులు క్రమపడతారు. శుభకార్యాలలో పాల్గొంటారు. అనుకోని ఆహ్వానాలు, అదనపు ఉద్యోగ బాధ్యతలు పైనబడగలవు.

వృషభం

(కృత్తిక 2,3,4పాదాలు, రోహిణి, మృగశిర 1,2పాదాలు)

ఆర్థికస్థితి సరిగా ఉండక ఖర్చులు పెరిగి ఇబ్బందులు పడతారు. అధికారుల సహకారం బాగుంటుంది. కాని సహచరులు, కుటుంబ సభ్యుల అనుకూలత తక్కువ. ఉద్యోగులకు స్థాన చలనం, ప్రయాణాలు, సెలవులు తప్పవు. పెట్టుబడి రంగాలలో అవకాశాలు వస్తాయి. క్రయవిక్రయాలలో రాబడి తగ్గుతుంది. విద్యాప్రగతి బాగుంటుంది. శుభకార్య ప్రయత్నాలు చేస్తారు. వారాంతంలో వస్తు లాభం ఉంటుంది. పనులు నిదానంగా జరుగుతాయి.

మిథునం

(మృగశిర 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

ఆర్థిక ఇబ్బందులుంటాయి. అనుకున్న పనులు సరిగా జరుగవు. రుణాలు చేస్తారు. ఆర్థికాభివృద్ధికి మీ ప్రయత్నాలకు ఆటంకాలు తప్పవు. ఉద్యోగులు పని నిర్వహణలో జాగ్రత్త అవసరం, అధికారుల వల్ల చిక్కులుంటాయి. ప్రభుత్వం వల్ల సమస్యలుంటాయి. విద్యాప్రగతి బాగుంటుంది. రాజకీయ, సాంస్కృతిక రంగాల వారికి పరిస్థితులు సరిగా ఉండవు. వారాంతంలో ప్రయాణాలు, స్థాన మార్పులుంటాయి.

కర్కాటకం

(పునర్వసు 4పాదం, పుష్య, ఆశ్లేషలు)

ఆదాయం పెరుగుతుంది. ఆర్థిక వ్యవహారాలు సర్దుబాటు కాగలవు. ఇంటి రిపేర్లు, ఆస్తులు కొనడం వంటి ప్రయత్నాలు జరుగుతాయి. శుభకార్య ప్రయత్నాలు అనుకూలిస్తాయి. రాజకీయ పలుకుబడి బాగుంటుంది. అధికారుల నుండి పనులు నేర్చుకొంటారు. వాణిజ్య రంగంలో భాగస్వామ్య అవకాశాలు వస్తాయి. కొత్త వస్తువులు కొనడం, వారం మధ్యలో శుభకార్యాలలో పాల్గొనడం, ప్రయాణాలుంటాయి. కుటుంబ సభ్యులకు ఆరోగ్య సరిగా ఉండదు. విద్యాప్రగతి బాగుంటుంది. రావలసిన బాకీలు అందుతాయి.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1వపాదం)

స్థిరాస్తుల వ్యవహారాలు, అప్పుల సంబంధమగు పేచీలు పరిష్కారమై లబ్ధి పొందగలరు. ఆదాయం పెరుగుతుంది. కొన్ని అదనపుకుటుంబ ఖర్చులుంటాయి. ఉద్యోగులకు పనుల వత్తిడి పెరుగుతుంది. స్థానమార్పులుండవచ్చు. కళా, రాజకీయ వర్గాల వారికి ఆదరణ, ప్రాబల్యం పెరుగుతుంది. బంధుమిత్రులతో స్వల్ప విరోధాలు ఏర్పడవచ్చు. విద్యార్థులకు ప్రగతి బాగుంటుంది. వారం మధ్యలో అనారోగ్యం, అనుకోని వృధా ప్రయాణాలుంటాయి. ఆర్థిక వ్యవహారాలు జాగ్రత్తగా నిర్వహించండి.

కన్య

(ఉత్తర 2,3,4పాదాలు, హస్త, చిత్త 1,2పాదాలు)

ఆర్థికస్థితి బాగుంటుంది. రుణాల వ్యవహారాలు తాత్కాలికంగా సర్దుబాటు కాగలవు. ఉద్యోగులకు గుర్తింపు, అధికారుల సహకారం ఉంటుంది. వ్యవసాయ, వాణిజ్య రంగాలలో పెట్టుబడులు పెరుగుతాయి. షేర్లు, క్రయవిక్రయాలలో లాభం ఉంటుంది. ఆరోగ్యం మాత్రం జాగ్రత్తగా కాపాడుకోవాలి. విద్యాప్రగతి బాగుంటుంది. ఉద్యోగార్థులకు మంచి అవకాశాలుంటాయి. శుభకార్య ప్రయత్నాలు అనుకూలిస్తాయి.

తుల

(చిత్త 3,4పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3పాదాలు)

ఆర్థికస్థితి బాగుండి, రాబడి పెరుగుతుంది. డబ్బు, ఆస్తి వ్యవహారాలు రాజీకి రాగలవు. మీ ఆలోచనలకు నెమ్మదిగా ఒక రూపు ఏర్పడుతుంది. డబ్బు పెట్టుబడి అవకాశాలు పస్తాయి. ఆరోగ్యలోపం, పస్తు, వాహన నష్టం ఉంటుంది. ఉద్యోగులకు సామాన్యంగా జరిగిపోతుంది. అధికార వర్గం పరపతి బాగుంటుంది. విద్యా ప్రగతి బాగుంటుంది. విదేశీ అవకాశాలు, శుభ వార్తలు అందుకొనడం జరుగుతుంది.

వృశ్చికం

(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఆర్థికస్థితి నిరాశగా ఉంటుంది. రావలసిన బాకీలు అందవు. ఏ పని అయినా సరిగా జరగక మానసికాందోళన ఉంటుంది. డబ్బు, బాకీలు, ఆస్తి వ్యవహారాలు కొంత నష్టంతో పరిష్కారం కాగలవు. కుటుంబ సభ్యులకు అనారోగ్యం, శుభకార్య ప్రయత్నాలకు ఆటంకాలుంటాయి. రాజకీయ ప్రత్యర్థుల ప్రాబల్యం పెరుగుతుంది. వస్తునష్టం, వాహన రిపేర్లు ఉండవచ్చు. విద్యాప్రగతి బాగుంటుంది. నిరుద్యోగులకు చిరుద్యోగ లాభం వుండవచ్చు.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

ఖర్చులు పెరిగి, ఆదాయం సన్నగిల్లుతుంది. వస్తు, వాహన స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. ఎదురుచూచే రుణాలు అందుతాయి. కుటుంబ సభ్యులకు, ముఖ్య బంధువులకు ఆరోగ్యం సరిగా ఉండదు. రాజకీయంగా కూడా ఇబ్బందులు పడతారు. కేసులు, సర్దుబాటు చేసికొనే అవకాశాలు వస్తాయి. శుభకార్యాలలో పాల్గొంటారు. పెట్టుబడి రంగాలలో వారు కూడా డబ్బు నిలబడిపోయి ఇబ్బందులు పడతారు.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4పాదాలు, శ్రవణ ధనిష్ఠ 1,2పాదాలు)

ఆదాయం పెరుగుతుంది. అన్ని రంగాల వారికి కొంత పరిధి లాభాలు అందుతాయి. పనులు నిర్వహించగల సమర్థత పొందుతారు. శుభకార్య నిర్వహణలు జరుగవచ్చు. పెట్టుబడి రంగాల నుంచి లాభాలు అందుతాయి. రాజకీయ వర్గాలకు ప్రాధాన్యం పెరుగుతుంది. దూర ప్రాంత ప్రయాణాలుంటాయి. బాకీల పరిష్కారం కొంత జరుగుతుంది. స్వల్ప ఉద్యోగ, గృహ మార్పులుండవచ్చు.

కుంభం

(ధనిష్ఠ 3,4పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2,3పాదాలు)

ఆర్థిక పరిస్థితి బాగుంటుంది. రుణ వసతులు బాగుంటాయి. కొత్త వస్తువులు కొనడం, శుభకార్యాలు నిర్వహించడం, పెట్టుబడి, వాణిజ్య రంగాలలో మంచి అవకాశాలు పొందడం ఉంటుంది. చిన్న చిన్న ఉద్యోగ లాభాలుంటాయి. శుభకార్య నిర్ణయాలు జరగవచ్చు. వారం మొదట్లో కొద్దిపాటి అనారోగ్యం, స్థిరాస్తులు కొనుగోలు చేయడం, అధికారుల సహకారం ఉంటుంది. కుటుంబంలో శాంతి ఉంటుంది. రాజకీయ ప్రాబల్యం బాగుంటుంది. విద్యాప్రగతి బాగుంటుంది.

మీనం

(పూర్వాభాద్ర 4పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఆర్థికపరమైన ఆలోచనలు, ఆచరణ ఎక్కువగా ఉంటుంది. శుభకార్యాలకు ఆటంకాలు రావచ్చు. నిర్ణయాలు వాయిదాపడవచ్చు. వ్యాపార, పారిశ్రామిక వర్గాలకు రాబడి పెరుగుతుంది. అధికారుల సహకారం బాగుండినా, ఉద్యోగులు పనులతో నలుగుతారు. దూరప్రయాణాలు, బంధువులతో తగాదాలు, కొద్దిపాటి అనారోగ్యం ఉంటుంది. విద్యాప్రగతి బాగుంటుంది. ప్రముఖులను కలుసుకొంటారు. కుటుంబసభ్యులకు ఆరోగ్యలోపం కలుగవచ్చు. ముఖ్యమైన ఒకటి రెండు పనులకు సన్నిహితులు ఆటంకాలు పెడతారు.

పంచాంగం

ముహూర్తాలు

తేది 8 ఆదివారం ఉదయం 10.06గం. లకు మకరలగ్నాన వివాహ, వ్యాపారాది శుభకార్యాలకు.

తేది 11 బుధవారం ఉదయం 9.42గం. లకు మకరలగ్నాన గృహారంభ, వ్యాపార, వివాహాలకు.

తేది 13 శుక్రవారం ఉదయం 9.42గం. లకు మకరలగ్నాన వ్యాపార, వివాహాది శుభకార్యాలకు సుముహూర్తాలున్నవి.

డిశంబర్ తిథులు

మార్గశిర శుద్ధ

తేది 7	శని	తదియ ఉ 9.04గం.లకు
తేది 8	ఆది	చతుర్థి ఉ 8.30గం.లకు
తేది 9	సోమ	పంచమి ఉ 8.27గం.లకు
తేది 10	మంగళ	షష్ఠి ఉ 8.56గం.లకు
తేది 11	బుధ	సప్తమి ఉ 9.58గం.లకు
తేది 12	గురు	అష్టమి ఉ11.20గం.లకు
తేది 13	శుక్ర	నవమి ప 1.10గం.లకు

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఏ.

జనవాణి

3వ పేజీ కొరవ

రించే క్రమంలో భాగంగా కొత్త ముఖ్యమంత్రి ముఫ్తీమహమ్మద్ సయీద్ జైళ్లలో పోటా కింద శిక్షను అనుభవిస్తున్న నేరస్తులను సైతం వదిలేస్తున్నారు. ఈ విధంగా వదలినవారిలో ఎక్కువమంది తరచూ పాకిస్తాన్‌ను సమర్థించినవారే. ప్రభుత్వం వీరిలో మార్పు తీసుక రావాలని చూస్తున్నా రాష్ట్రంలో ఏదో ఒక చోట ఉగ్రవాదులు విధ్వంసం సృష్టిస్తునే వున్నారు. రఘునాథ ఆలయంలో వీళ్లు చేయబోయిన దారుణం అందరికీ తెలిసిందే. ఇంకా కాశ్మీర్ జైళ్లలో మగ్గుతున్న ఉగ్రవాదులందరినీ క్షమాభిక్ష పెట్టి వదిలేస్తే దేశంలో ఎన్ని దారుణాలు చేస్తారో? ఈ విషయంలో ముఫ్తీ ప్రభుత్వం పునరాలోచిస్తే బాగుంటుంది.

నెల్లూరు గుణపాటి వేణుగోపాల్

నక్సలైట్లు దారితప్పి పోయారు

నక్సలైట్ల ఉద్యమం దారితప్పి పోయింది. నక్సలైట్లు ప్రజల బాగుకోసం ఉద్యమిస్తున్నామంటూ, చివరకు వాళ్ల ప్రాణాలనే పోట్లాపెట్టుకొని సంఘటనలు ఎక్కువయ్యాయి. విప్లవమంటే విధ్వంసమని ఏ కమ్యూనిస్ట్ సిద్ధాంతకర్త చెప్పలేదు. దొంగలు, దోపిడీ ముఠాలు, ప్రజల పట్ల ఏ మాత్రం బాధ్యతలేని వ్యక్తులు విధ్వంసాన్ని రమ్ముకొంటారు. నక్సలైట్లు ఇప్పుడు తమ సిద్ధాంతాలను పక్కన బడేసి మందుపాతరలనే నమ్ముకున్నట్లు తెలుస్తూంది. వరంగల్ జిల్లాలో ఇటీవల జరిగిన మందుపాతర విధ్వంసంలో ఒక ఆర్టీసి బస్సు తునాతునకలైపోగా తల్లి ఒడిలో నిద్రిస్తున్న ఒక పసికందు ఆ నిద్రలోనే కన్నుమూసింది. భద్రమైన భవిష్యత్తును ఈ సమాజంనుంచి డిమాండ్ చేస్తున్న ఆ పసికందును మందుపాతర పెట్టి పేల్చేసే వాళ్ళు నక్సలైట్లకు ఎవరిచ్చారో చెప్పాలి. నక్సలైట్లు ఇప్పటికైనా తమ బాధ్యత గుర్తెరిగి ఆయుధాలు పక్కనబెట్టి జనచైతన్యానికి కృషి చేయాలి.

కావలి *కె.సుబ్రహ్మణ్యం*

గుంపర్లపాడు స్కూల్ స్థలాన్ని ఆక్రమించేశారు

అనుమసముద్రంపేట మండలం గుంపర్లపాడు గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు ఆరు ఎకరాల స్థలం వుంది. ఈ స్థలం మంచి కొండలిలో వుండడం వల్ల కాంగ్రెస్, తెలుగుదేశం నాయకులు స్కూల్ స్థలాన్ని ఆక్రమించి బ్రాందీ షాపులు పెట్టించారు. స్కూల్ కాంపౌండ్‌లో పశువులు మేపుకొంటున్నారు. కొందరు బహిర్భూమిగా ఉపయోగించుకొంటున్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలలో పారిశుధ్య కార్యక్రమాలు అమలుపర్చడం కోసం ప్రత్యేక పథకం ద్వారా 20 కోట్ల వెంకయ్యనాయుడు మంజూరు చేయించారు. ఈ పథకంలో ఈ స్కూల్‌ను చేర్చి కాంపౌండ్ వాల్ తోపాటు, పిల్లలకోసం మరుగుదొడ్లు కట్టించాలి. స్కూల్‌లో ఏళ్లతరబడి భర్తీ చేయకుండా వున్న వాచ్‌మెన్ పోస్టును వెంటనే భర్తీచేస్తే స్కూల్ పరిసరాలు అసాంఘిక కార్యక్రమాలకు కేంద్రం కావు.

గుంపర్లపాడు *ఎం.రమణయ్య*

సిఇఓ తనవైఖరి మార్చుకోవాలి

జిల్లా పషరిత్ ఛేర్మన్ ఎల్లా ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధి. అటువంటి ప్రజాప్రతినిధి సలహాలు, సూచనలను జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వహణాధికారి పట్టించుకోకపోవడం రాజ్యాంగాన్ని అతిక్రమించినట్లే. ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన అధికారికేంద్రాల వల్ల అవినీతి ఫరిడవిల్లుతుందే తప్ప ప్రజలకు ఒనగూడే ప్రయోజనం ఏదీ లేదు. జడ్పీ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఇప్పటికైనా తన ధోరణి మార్చుకొని ప్రజలచేత ఎన్నికైన మండలాధ్యక్షులు, జడ్పిటిసి సభ్యులు, జి.ప. ఛేర్మన్ మాటకు గౌరవమిస్తే బాగుంటుంది.

కావలి *ఎన్.బాబు*

50 ఏళ్ల క్రితం

3వ పేజీ తొరవ

కరువుసహాయ కమిటీ సెక్రటరీ అయిన రావుసాహెబ్ చుండూరు సుబ్బయ్యగారి పై 1952 సంవత్సరమునకు లైసెన్సు లేకుండా అమోనియం సల్ఫేటు అమ్మినందుకు జుడీషియల్ డిస్ట్రిక్ట్ మేజస్టేటు కోర్టులో 23-11-52 తేదిన కేసు పెట్టబడి 15-12-52 తేదీకి వాయిదా వేయబడినట్లు తెలుస్తున్నది.

పొట్టి శ్రీరాములుగారి ప్రాయోపవేశము

ఆంధ్ర రాష్ట్ర సాధనకై శ్రీ పొట్టి శ్రీరాములు గారు జరుపుతున్న ప్రాయోపవేశమునకు సానుభూతిగా 3 తేది నెల్లూరులో హర్తాళ్ జరిగి సాయంత్రం సభలో ఆంధ్ర ప్రజల భాగ్యాభివృద్ధికి శ్రీరాములుగారి ప్రాణములు అత్యంతావశ్యముగాన వారి దీక్షపట్ల సానుభూతి తెలుపుచూ ప్రాయోపవేశమును విరమింపజేయవలసినదిగా ప్రార్థిస్తూన్నా మద్రాసుతో కలసిన ఆంధ్రరాష్ట్రాన్నిగాని, అది సాధ్యం గాని యెడల మద్రాసును ప్రత్యేక కమీషనరు పాలన కింద ఏర్పాటు చేయమని కోరుతూ తీర్మానించిరి. పరుచూరు, పైడా, రేబాల లక్ష్మీ నర్సారెడ్డి మున్నగువారు సభలో మాట్లాడిరి.

రెడ్‌క్రాస్ సొసైటి

గత 29 తేది కలిక్టర్‌వారి అధ్యక్షతన జరిగినసభలో రెడ్‌క్రాస్ సొసైటి నెల్లూరు బ్రాంచిని పునరుద్ధరించిరి. 1953 సంవత్సరమునకు ఈ క్రింది వారిని కార్యవర్గమున ఎన్నుకొనిరి. కలిక్టర్ అధ్యక్షుడు, ఏనుగు సుందరరామిరెడ్డిగారు ఉపాధ్యక్షులు - కార్యదర్శి, కోశాధిపతి డాక్టర్ మ్యాతూన్ - మరి ఏడుగురు సభ్యులను ఎన్నుకొనిరి.

శ్రీరాములుగారి నిరాహారదీక్ష

ఆంధ్ర రాష్ట్రావతరణకు శ్రీపొట్టి శ్రీరాములుగారు గావిస్తున్న నిరాహారదీక్షకు ఈ రోజుతో 48రోజులు నిండుతాయి. వారి పరిస్థితి చాలా ప్రమాదకరంగా వుందని డాక్టర్లు ప్రకటించారు. ఉపవాసం విరమించమని అన్నివర్గాలనుండి, అన్నిమూలలనుండి విజ్ఞప్తులు వస్తున్నవి.

టవున్ చోరీలు

26-11-52 రాత్రి సుబేదారుపేటలో బెంజిమెన్ ఇంటి మిద్దె మీద ఎక్కి తాళాలు పగులగొట్టి నగలు వగైరా సుమారు 3 వేల రూపాయల సొత్తులు అపహరించిరి. ఈ గ్యాంగు ఇంకా దొరకలేదు.

విమర్శకుడు

జమీన్‌రైతు

వెంకటరమణ విలాస్ మిద్దెపై, పాగాతోట, నెల్లూరు. ఫోన్: 2327354

చందా

సంవత్సరానికి రూ.150లు
విదేశాలకు రూ.800లు
చెక్కు ద్వారా చందా చెల్లించు వారు అదనంగా బ్యాంక్ కమీషన్ రూ.40లు కలిపి పంపండి

నెల్లూరు సంగతులు

4వ పేజీ కొరవ

మంది గన్‌మెన్లు ఈ డ్యూటీలో నిమగ్నమై వున్నారు. ఇంటిలిజెన్స్ రూల్స్ ప్రకారం ప్రతిమూడు నెలల కొకసారి గన్‌మెన్లు మారుతుండాలి. ప్రజా ప్రతినిధులు తమ పర్యటన వివరాలు ముందుగా గన్‌మెన్లకు చెప్పాలి. వీరిని తాము ప్రయాణించే వాహనంలో ముందుసీటులో కూర్చో బెట్టుకోవాలి. కాని చాలామంది ఎమ్మెల్యేలు తమ వాహనంలో గన్‌మెన్లకు అసలు చోటివ్వతంలేదు. జిల్లాలో ప్రజా ప్రతినిధులకు పెద్ద ప్రాణభయాలు ఏమి లేకపోవడంతో వీళ్లను ఇంటికి కాపలా పెట్టి వెళ్లిపోతున్నారు.ప్రతి గన్‌మెన్‌కు ప్రతిరోజూ 60రూపాయల చొప్పున నెలకు 18వందల రూపాయల అలవెన్స్ ఇవ్వాలనివున్నా, పోలీసు కార్యాలయంలో 840 రూపాయలే ఇస్తున్నారట. మొత్తం మీద నెల్లూరు జిల్లాలో ప్రజా ప్రతినిధుల వద్ద గన్‌మెన్లు గాడిద చాకిరి చేస్తున్నారు.



నెల్లూరు మూలపేట సరస్వతీ సమాజంలో గత ఏడాదిగా మహాభారత ప్రవచనాన్ని చేసిన మోపూరు వేణుగోపాలయ్యను సన్మానిస్తున్న సమాజం అధ్యక్షులు అంజనేయులు, బాబురావు తదితరులు.

ప్రభుత్వ భూములు కబ్జాచేసిన తెలుగునేతలు

నెల్లూరు పట్టణంలోని శివారు ప్రాంతాలను తాకుతూ పోతున్న నాలుగు లైన్ల జాతీయ రహదారి ప్రక్కనున్న ప్రభుత్వ శివాయి భూములను తెలుగునేతలు కబ్జా చేసేశారు. ఈ భూకబ్జాకు మండల రెవిన్యూ కార్యాలయంలోని సర్వేయర్ కూడా శక్తివంచన లేకుండా తెలుగునేతలకు సహకరించాడు. పెన్నానదిలో రెండవ బ్రిడ్జితో నెల్లూరు పట్టణంలో ప్రారంభమయ్యే నాలుగులైన్ల జాతీయ రహదారి నవలాకులగార్డెన్స్, కిసాన్‌నగర్, ఆకుతోట హరిజనవాడ, హరనాధపురం చివర, ఉమ్మారెడ్డిగుంట, వికలాంగుల కాలనీ, పడారుపల్లి, అయ్యప్పగుడి ప్రాంతాలను తాకుతూ చెముడుగుంట ముందు ఇప్పుడున్న జాతీయరహదారిలోకి వెళ్లి కలుస్తుంది. ప్రస్తుతం జాతీయ రహదారి కొనసాగే ప్రాంతాల్లో గతంలో ఎకరాభూమి ఎలువ 50వేల రూపాయలు మాత్రమే వుండింది. ప్రస్తుతం కొత్తరోడ్డు మూలంగా లక్షలు పలుకుతూంది. భవిష్యత్తులో రోడ్డు నిర్మాణం పూర్తయితే చుట్టుపక్కల భూమి ఇంకా రేటు పలుకుతుందన్న దురాలోచనతో నవలాకుల తోట, కిసాన్‌నగర్, ఉమ్మారెడ్డిగుంట, పడారుపల్లి, వికలాంగులకాలనీ వద్దనున్న ప్రభుత్వభూములను గుర్తించి వీటిని తెలుగు నేతలు తమ ఆధీనంలోకి తెచ్చుకొన్నారు. తమ ఆధీనంలో వున్నట్లు ఈ భూములు పాత తేదీలతో పట్టాలు పుట్టించను ప్రయత్నాలు మొదలెట్టారు. వికలాంగులకు మాజీకలెక్టర్ రాజా నివేశన స్థలాలకు పట్టాలిచ్చారు. అప్పట్లో ఈ భూమికి పెద్ద డిమాండ్ లేక, కనీస వసతులు లేక పలువురు ఈ స్థలాలు విడిచి వెళ్లిపోయారు. వీటిలో చాలా వాటిని తెలుగునేతలు తమ ఆధీనంలోకి తెచ్చుకొన్నట్లు తెలిసింది. తెలుగునేతల భూదురాక్రమణ వ్యవహారాలపై కలెక్టర్ శ్రద్ధపెట్టాలి. వీరికి సహకరిస్తున్న రెవిన్యూ అధికారులపై తగినచర్యలు తీసుకొని భవిష్యత్తులో ప్రజా ప్రయోజనాలదృష్ట్యా ఈ ప్రభుత్వ భూములను కాపాడాల్సి వుంది.

అధికారులపై ప్రైవేటు కేసులు

నకిలీ ఎరువుల సూత్రధారులపై సమైక్యతీతో స్పందించకపోతే ఈ కేసును పరిశీలిస్తున్న నెల్లూరు రూరల్ సిఐ, ఎస్‌ఐ, వ్యవసాయశాఖ జాయింట్ డైరక్టర్‌పై ప్రైవేటు కేసు దాఖలు చేస్తానని నెల్లూరు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి ప్రకటించారు. నకిలీ ఎరువుల విషయంలో పూర్తిగా నష్టపోయింది రైతులని, ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి వున్నా వీటి తయారీదారులపై నాన్ బెయిలబుల్ సెక్షన్‌కింద కేసు నమోదు చేయాలన్నారు.

కాన్వెంట్లసంఘాధ్యక్షునిగా ప్రతాప్‌రెడ్డి

ఆంధ్రప్రదేశ్ ట్యుటోరియల్స్ అండ్ కాన్వెంట్స్ అసోసియేషన్ జిల్లా సర్వసభ్య సమావేశంలో సర్వోదయా కాలేజి సెమినార్‌హాల్‌లో 1తేది జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. అధ్యక్షునిగా కర్తం ప్రతాపరెడ్డి, ఉపాధ్యక్షులుగా జె.బాలయ్యనాయుడు, జి. వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా జడ్. శ్రీనివాసులురెడ్డి, కార్యదర్శులుగా షేక్.నుల్తాన్, ఎస్ శ్రీరాములురెడ్డి, కోశాధికారిగా కె. కృష్ణకుమార్‌లను ఎన్నుకొన్నారు. ఎన్నికలను సంఘం రాష్ట్ర కార్యదర్శి షేక్. అన్వర్‌బాషా పర్యవేక్షించారు.

పంచాయితీరాజ్ సెల్ కన్వీనర్‌గా మందా బాబ్జి

రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ పంచాయితీరాజ్ సెల్ కన్వీనర్‌గా మందాబాబ్జి నియమితులయ్యారు. మెకానికల్ ఇంజనీరింగ్‌లో పట్టభద్రుడైన బాబ్జి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ముఖ్యఅనుచరుడు. ఆల్మట్టి, కరెంట్‌ఛార్జీలు. ఇంటిపన్నుల ఉద్యమంలో ఉత్సాహంగా పాల్గొన్న యువకుడు. కరెంట్ ఛార్జీల వ్యతిరేక ఉద్యమంలో ప్రభుత్వం పెట్టిన అక్రమకేసుల మూలంగా 16 రోజులు జిల్లా జైలులో కూడా వుండినాడు. తనను ఈ పదవిలో నియమింపజేసిన పిసిసి అధ్యక్షుడు సత్యనారాయణరావు, డిసిసి అధ్యక్షుడు సివి శేషారెడ్డి, ఎమ్మెల్యే వివేకానందరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

మొక్కలునాటిన ఎస్వీజిఎస్ విద్యార్థులు

వేణుగోపాలస్వామి జూనియర్ కళాశాలలో పచ్చదనం - పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా నవంబర్30 తేది ఎస్ఎస్ఎస్ విభాగం విద్యార్థులు 200 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ టివి.అశోక్‌కుమార్‌రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ సిహెచ్ రమేష్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

బ్రాహ్మణ వివాహవేదిక

నెల్లూరు ఏనుగు సుందరరామిరెడ్డి రోటరీ కళ్యాణ మండపంలో 8 తేది బ్రాహ్మణ వివాహ పరిచయవేదిక కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. ఈ వివాహ పరిచయవేదికను అన్నిశాఖల, అన్ని వయస్సుల బ్రాహ్మణ వధూవరులు విరివిగా పాల్గొని జయప్రదం చేయమంటున్నారు నిర్వాహకులు.

నాన్‌డెల్టా

4వ పేజీ కొరవ

చేసే విషయమై వెంటనే జిల్లా సాగునీటి సలహాసంఘాన్ని సమావేశపర్చాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఉద్యమ పథాన సాగుతాయన్నారు.

చిత్రసమీక్ష

9వ పేజీ కొరవ

దేందుకు హీరో ఆ అమ్మాయిని రేప్ చేస్తాడు. నువ్వూ ఆ సూత్రాన్ని పాటించమని అతనికి సలహా యిస్తాడు. అతను ఆలోచనలో పడతాడు.

రాత్రి చీకటిలో తలుపు తట్టిన శబ్దం కావటంతో సీత అక్క గీత (రాశి) తలుపుతీస్తుంది. తప్పతాగి తూలుతూవున్నవ్యక్తి ఆమెను సీతగా భ్రమించి ఆమెకు మత్తుమందు వాసన చూపించి ఆమెను రేప్ చేస్తాడు. గీతను రేప్ చేసింది బుల్లెబ్బాయేనని నిర్ణయించుకుంటారు. గీత, బుల్లెబ్బాయిని పెళ్లి చేసుకొనేందుకు సిద్ధమవుతుంది. కాని గీతను రేప్ చేసింది బుల్లెబ్బాయి స్నేహితుడు కొండబాబు అని చివరన తేలుతుంది.

చిత్రానికి చివరన మంచి నస్నెన్స్, మలుపు కుదిర్చాడు దర్శకుడు. బాలాకుమార్ చలాకిగా నటించాడు. చిత్ర తనకున్న చిన్నపాత్రలో అందంగా కనిపించింది. గీతగా రాశి భావప్రకటన బాగుంది. మిగతా పాత్రధారులకు ప్రాముఖ్యతలేదు.

సినిమా

9 పేజీ కొరవ

చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే తత్తమసింగ్ పవార్ ఈ సినిమా నిర్మాత. ప్రముఖ ఫిల్మ్ మేకర్ వితంగి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరించే ఈ చిత్రాన్ని కోట్లాది రూపాయల బడ్జెట్‌తో అంతర్జాతీయ ప్రమాణాలతో తెరకెక్కిస్తున్నారు. ఎస్. చంద్ర దర్శకత్వం వహించే ఈ చిత్రానికి హృదయనాథ్ మంగేష్కర్ సంగీతం సమకూరుస్తున్నారు.



కర్తం ప్రతాపరెడ్డి

అభినందనలు

విద్యార్థి ప్రతినిధిగా, విద్యార్థి సంఘనాయకునిగా, విద్యా ఉద్యమాల యోధుడిగా, విద్యా సమస్యల పరిష్కర్తగా, విద్యా సంస్థల అభివృద్ధి కారకుడిగా, విద్యా సంస్థ నిర్వహణాదక్షుడుగా అహర్నిశం విద్యారంగానికి తన సేవలందిస్తూ... సర్వత్రా ప్రశంసలు పొందుతూ... నేడు ఆంధ్రప్రదేశ్ ట్యుటోరియల్స్ కాన్వెంట్స్ అసోసియేషన్ (ఎ.పి.టి.సి.ఎ) సభ్యుల అపార నమ్మకాన్ని సాధించి జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికై, సంస్థ బాధ్యతలను స్వీకరించిన మా శిష్యుడు, శ్రేయోభిలాషి, వికాస్ స్కూల్ అధినేత

కర్తం ప్రతాప్‌రెడ్డికి

హార్థిక శుభాకాంక్షలతో...

డా॥ ఎన్. తిరుపాలు
M.Com., Phd., M.B.A.,
ప్రిన్సిపాల్, శ్రీ సర్వోదయ కాలేజి, నెల్లూరు

కె. చంద్రమోహన్
కరస్పాండెంట్
శ్రీ సర్వోదయ కాలేజి, నెల్లూరు

Registered : RN 1156 / 57

No. Plg. / RNP / 52 / 5 / 2000

జిల్లావార్తలు

5వ పేజీ తొరవ

దాటుతున్నారని పలువురు స్థానికులను రైల్వే పోలీసులు అరెస్ట్ చేసి, కోర్టులో హాజరుపర్చి పరిహారం వసూలు చేయడం చర్చనీయాంశ మయ్యింది. పట్టాలు దాటకుండా రావాలంటే కిలోమీటరు చుట్టూ తిరిగి రావాల్సి వస్తుందని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ఫ్లైఓవర్‌బ్రిడ్జి కట్టకుండా, ప్రజలను ఆర్‌పిఎఫ్ ఎస్‌ఐ హీరాసింగ్ అరెస్ట్ చేయడం విమర్శలకు దారి తీస్తోంది. గూడూరులో రైలు పట్టాలు దాటే సమస్య ప్రత్యేకమైంది కాబట్టి ఏదో ఒకచోట రైల్వే కానిస్టేబుళ్లను పెట్టించి, నిర్దేశిత వేళల్లో ప్రజలు పట్టాలు దాటించే ఏర్పాట్లు ఆర్‌పిఎఫ్ అధికారులు చేయాలి ఆ పని మాని కేసులు నమోదు చేయడం భావ్యమా?

పోటుపాళెం సొమ్ము స్వాహా!

గూడూరు రూరల్‌మండలం పోటుపాళెం పంచాయతీ సొమ్మును సర్పంచ్, మాజీ సర్పంచ్ కుమ్మక్కై, ఒక పథకం ప్రకారం స్వాహా చేస్తున్నారు. గతంలో పంచాయతీకి కేటాయించిన లక్ష75 వేల రూపాయల నిధులను సర్పంచ్ కృష్ణయ్య, మాజీ సర్పంచ్‌తో కలసి స్వాహా చేయడంతో జిల్లా పంచాయతీ అధికారులు ఆయన చెక్ పవర్‌ను రద్దుచేశారు. గూడూరు ఆర్టీసి డిపో, ఇంజనీరింగ్ కాలేజి ఈ పంచాయతీ పరిధిలోనికే వస్తాయి. ఆర్టీసి డిపో నుంచి పన్నుగా వసూలు చేసిన 22,400 రూపాయల చెక్కు, ఇంజనీరింగ్ కాలేజినుంచి ఇంతకన్నా పెద్దమొత్తం వసూలు చేసిన చెక్కును సర్పంచ్ తన స్వంత ఖాతాలో వేసుకొన్నాడు. చెక్‌పవర్ కోల్పోయిన పంచాయతీ సర్పంచ్‌కు ఇంటి పన్నులు వసూలు చేసే అధికారం లేదు. గ్రామ కార్యదర్శి ఈ పని చేయాలి. కాని సర్పంచ్ దర్జాగా ఇంటిపన్నులు వసూలు చేసుకొని జల్సా చేసుకొంటున్నారు. ఈ సర్పంచ్‌కు ఒక రిపైర్డ్‌ఎస్‌ఐ అండగా వుండడంతో ఏ అధికారి అతన్ని ప్రశ్నించే సాహసం చేయడంలేదు. జిల్లా పంచాయతీ అధికారికి ఈ అక్రమ వ్యవహారాన్ని పరిశీలించాల్సిన బాధ్యత లేదా?

పనికి ఆహారంపై మంత్రికి నివేదిక

మనుబోలు మండలంలో జరిగిన పనికి ఆహారపథకం అవకతవకలపై రాష్ట్ర సమాచారమంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డికి ఒక నివేదిక ఇవ్వనున్నట్లు జిల్లా తెలుగుదేశం పార్టీ అడహాక్ కమిటీ కన్వీనర్ ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి చెప్పారు. మనుబోలు మండలపరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ చెరుకుముడి పంచాయతీలో పనికి ఆహార పథకం కింద పదిలక్షలు మంజూరైతే, పది శాతం కూడా పనులు జరగలేదన్నారు. రాపూరు, మనుబోలులో కాంగ్రెస్ నేతలు భారీగా పనికి ఆహారం నిధులు స్వాహాచేసినట్లు శ్రీనివాసులు రెడ్డి ఆరోపించారు.


పనికి ఆహారం పనులు చేయకుండానే స్వాహా!

పనికి ఆహారపథకం కింద మనుబోలు మండలం మొగళ్లపూడి కమాలు నుంచి కొమ్మలపూడి డొంకవరకు పని చేయకుండానే, మంజూరైన బియ్యం స్వాహా చేశారు. ఈ కుంభకోణంలో సూత్రధారి అయిన డీలర్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకొని, బియ్యాన్ని సీజ్ చేశారు.

పరమనీచం

5వ పేజీ తొరవ

వెధవ పనిని కప్పిపుచ్చుకొనేందుకు ఎమ్మో కుమారుడు బుచ్చి సిఐకు తనను కులం పేరుతో దూషించి కొట్టారని తప్పుడు ఫిర్యాదు చేశాడు. ఇక రాజ తలుచుకొంటే దెబ్బలకు కొదవా అన్న చందంగా సిఐగారు రైతుల్ని తీసుకొచ్చి స్టేషన్‌లోవేసి కుంగా చావగొట్టారు. విషయం తెలిసిన వెంటనే దగదర్తి, సంగం తెలుగుదేశం నాయకులు చేసిన రాజీ ప్రయత్నాలు ఫలించలేదు. అయితం పాడు నుంచి 500 మంది రైతులు మరియు కార్యకర్తలు వచ్చి ఎమ్మో ఇంటి ముందు 'ఎమ్మో డౌన్‌డౌన్ ఆమె కుమారుడి రౌడీయిజం నశించాలని' ధర్నా చేయడంతో ఈ వ్యవహారం బయటపడింది. ఎమ్మో గారి పుత్రరత్నం రౌడీయిజానికి ఇదొక్క టేకాదు. గతంలో తన పెట్రోలు బంకువద్ద గలబా చేస్తున్నాడనే సాకుతో తురిమెర్లకు చెందిన ఒక వ్యక్తిని పోస్టాఫీసు వద్ద ఎమ్మో కుమారుడి అనుచరులు చావబాదారు. అలాగే ఎమ్మో ఇంటి పక్కనే గల ఒక వ్యక్తిని కూడా ఇతను బెదిరించాడని వినికిడి. ఇతను చూసేందుకు అమాయకంగా కనిపించినా, ఎమ్మో కొడుకు నన్న అహంకారం మాత్రం జాస్తి. వీరు ఉండే సందులో నుంచి వచ్చేటప్పుడు, పోయేటప్పుడు వీరి కారుకు ఎదురు ఉండకూడదు. ఎవరన్నా అర్ధం పెట్టరంటే వారి పని అంతే. ఎమ్మోగారు తమరు ప్రజలు ఓట్లు వేస్తే గెలుపొందారు. మరిఅలాంటి ప్రజల పాద తమరి కుమారుడు చేస్తున్నదౌర్జన్యాలను తమరు చూస్తూ ఊరుకుంటే ఎలా గండి?




కలువకూరు నూలిశేఖరరెడ్డి (కెవిఆర్) కుమారుడు రాజశేఖరరెడ్డి, కావలి తేతిరెడ్డి కిషోర్‌కుమార్‌రెడ్డి కుమార్తె శ్వేతప్రియల వివాహం నవంబర్ 29తేది సిపిఆర్ కళ్యాణ మండపంలో జరిగింది.

జమీన్‌రైతు

తెలుగు వార పత్రిక

వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పాగతోట, నెల్లూరు - 524 001. ఫోన్: 2327354

అభిమాన పత్రికతో అందమైన బహుమానం



జమీన్‌రైతు చందాదారులందరికీ
నూతన సంవత్సర కానుకగా

ఆర్వాట్ కంపెనీ
అందమైన వాల్ క్లాక్

1-12-2002 నుంచి 31-3-2003 లోపు చందాదారులుగా చేరే వారికి
మరియు రెన్యువల్ చేసే పాత చందాదారులకు ఈ బహుమానం అందుతుంది.



కేవలం రు150ల చందాతో -

* సంవత్సరం పాటు వారం వారం జమీన్‌రైతు
* మీ ఇంటికి అలంకరణగా వాల్‌క్లాక్
* కానుక లాభం - పోస్టు ఖర్చు ఉచితం

చందా చెల్లించిన వెంటనే రశీదుతో పాటు కానుక అడిగి తీసుకోండి, ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డి.డి. ద్వారా చందా పంపేవారు మా కార్యాలయానికి స్వయంగా వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు. చెక్కుల ద్వారా చందా చెల్లించేవారు బ్యాంకు కమీషన్ రూ.40లు అదనంగా చెల్లించాలి.

సాహసోపేత వాస్తవ వార్తాచిత్రిక
జమీన్‌రైతు పత్రిక

పంటి నొప్పా పీకించుకుందామనే ఆలోచనే వద్దు
పళ్లు పీకిన, లేదా ఊడిన రోజే కృత్రిమ దంతాలు అమర్చవచ్చా?
రోజూ తీయనవసరం లేకుండా అమర్చే పళ్లు వున్నాయా?
పిప్పి పన్నును తీసివేయకుండానే చికిత్స చేయవచ్చా?
పళ్ల మధ్య సందులు సరిచేయగలమా?
చిగురు వ్యాధుల వల్ల గుండెజబ్బులు వస్తాయా?
పంటి మీద గార తీయడం వల్ల పంటిపై పొర (ఎనామిల్) దెబ్బ తింటుందా?
దంతవ్యాధుల వల్ల ఇతర అవయవాలకు వ్యాధి సోకుతుందా?
విరిగిన పళ్లను కాస్మాటిక్ చికిత్సతో అందంగా సరిదిద్దవచ్చా?
షుగర్ వ్యాధి వున్నవారు దంత ఆరోగ్యం పట్ల శ్రద్ధవహించాలా?
వంకర పళ్లను ఒక్కరోజులో సరిచేయవచ్చా?

ఇటువంటి మీ సందేహాలకు, పంటి సమస్యలకు తగిన సూచనలు, సలహాలను దంత ఫైద్యంలో అత్యంత ఆధునిక నిపుణత కల్గిన డాక్టర్ల బృందంచే మీకు ఉచితంగా అందచేయబడతాయి.

ఈ సదవకాశం మా ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా
తేది 1.12.2002 నుండి 12.12.2002 వరకు మాత్రమే.

సంప్రదించండి:

స్వస్థత సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల

రామమందిరం, ఆర్.టి.సి., బస్టాండు దగ్గర, నెల్లూరు. ఫోన్ : 2330949

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.